తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
ఆదివారం
04 జనవరి 2026
పేజీలు : 8
Follow :

## యూరియా కొరత అనే అసత్య ప్రచారాలు

# రైతులు నమ్మవద్దు

○ జిల్లాలో 15 వేల 812 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉంది

○ యూరియా స్టాక్ పై పత్రిక ప్రకటన విడుదల చేసిన కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి, జనవరి 03 (జనంసాక్షి) :** యూరియా కొరత అనే అసత్య ప్రచారాలు రైతులు నమ్మవద్దు అని×జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. యాసంగి పంట సాగు విస్తీర్ణం , రైతుల అవసరాలను పరిగణనలోకి తీసుకుని 38 వేల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉంటుం దని ప్రణాళికలు తయారు తయారు చేసామని, జిల్లాకు ఇప్పటివరకు 15 వేల 812 మెట్రిక్ టన్నుల యూరియా స్టాక్ వచ్చిందని కలెక్టర్ తెలిపారు.రైతులకు సకాలంలో యూరియా పంపిణీ చేసేందుకు అన్ని మండలాల్లో సమగ్ర చర్యలు చేపట్టామని, మార్క్ ఫెడ్ ద్వారా యూరియా నిల్వలను ప్యాక్స్ (ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు), ఏ.ఆర్.ఎస్.కే (వ్యవసాయ రైతు సేవా కేంద్రాలు), డి.సీ.ఎం (జిల్లా కోపెరేటి వ్మార్కెటింగ్సొ సైటీస్) ,ఎఫ్.పి.ఓ (రైతు ఉత్పత్తి దారుల సంస్థలు)లకు అందుబాటులోకి తీసుకురావడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని అన్నారు.ప్రస్తుతం మన పెద్దపల్లి జిల్లాలో 15 వేల 812 మెట్రిక్ టన్నుల యూరియా స్టాక్ అందుబాటులో ఉందని తెలిపారు. జిల్లాలోని రైతులు యూరియాను ముందస్తగా ఫర్టిలైజర్ బుకింగ్ అప్ ద్వారా బుక్



చేసుకొని , ప్రశాంతంగా విడతల వారీగా మీకు అవసరమైన యూరియా బస్తాలు పొందవచ్చుని తెలిపారు.ప్రతి మండలంలో సొసైటీలు, ప్రైవేట్ డీలర్ల వద్ద యూరియా నిల్వలను అందుబాటులో ఉంచడమే కాకుండా, సకాలంలో సరఫరా కొనసాగించేందుకు జిల్లా యంత్రాగం కూడా తరచుగా జిల్లాకు యూరియా కేటాయింపుల కోసం వ్యవసాయ శాఖా డైరెక్టర్ గారి దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని అన్నారు.యూరియా పంపిణీ సంబంధిత అంశాలలో రైతులు ఎటువంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని, జిల్లా యంత్రాగం, జిల్లా వ్యవసాయశాఖ యూరియా సరఫరాను నిరంతరం పర్యవేక్షిస్తోందని, ఎటువంటి సమస్యలు ఉన్నా, మీ మండల వ్యవసాయ అధికారి, వ్యవసాయ విస్తరణ అధికారి దృష్టికి తీసుకుని రావాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## మహాత్మా గాంధీ పేరు

# తొలగిస్తారా..?

### మంత్రి శ్రీధర్ బాబు ఆగ్రహం..!



**మంథని, (జనంసాక్షి) :** దేశస్థాయిలో గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేద కూలీలకు ఉపాధి కల్పించడం కోసం అప్పటి యూపీఏ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో నుంచి మహాత్మా గాంధీ పేరు తొలగించడం పట్ల రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామాల్లోని పథకాలకు తూట్లు పొడుస్తూ గ్రామాల గురించి బిజెపి నాయకులు మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. బిజెపి సీఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి పవర్ ఫుల్ నేత అని, ప్రధాని మోదీ, అమిత్ షా తో దగ్గర సంబంధాలు ఉన్నాయని.. పథకాల నుంచి పేర్లు తొలగించడం మానుకోవాలని చెప్పడమే కాకుండా.. పట్టణాల్లోని నిరుపేదలకు ఉపాధి కల్పించడం కోసం జాతీయ పట్టణ ఉపాధి హామీ పథకాన్ని తీసుకువచ్చేలా చొరవ తీసుకోవాలని మంత్రి శ్రీధర్ బాబు సూచించారు.

## ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ వేగవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి,జనవరి 03(జనంసాక్షి) :** ప్రత్యేక సమగ్ర ఓటర్ జాబితా సవరణ 2025 ను వేగవంతం చేయాలని మిగతా 12లో



## సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

5లో



## విజ్ఞాన వినోద యాత్రకు బయలుదేరిన తెలంగాణ ఆదర్శ పాఠశాల విద్యార్థులు

**సదా శివనగర్ జనవరి 3 (జనంసాక్షి)** తెలంగాణ ఆదర్శ పాఠశాల సదాశివ నగర్ కు చెందిన విద్యార్థులు విజ్ఞాన విహారయాత్రలో భాగంగా వరంగల్ బయలుదేరడం జరిగింది. ఈ విజ్ఞాన విహారయాత్రలో వేయి స్తంభాల గుడి, భద్రకాళి టెంపుల్ ,వరంగల్ కోట జూ పార్క్, రీజనల్ సైన్స్ సెంటర్ వంటివి సందర్శించడం జరిగింది. ఈ యాత్ర వల్ల విద్యార్థుల్లో విజ్ఞానం చారిత్రక అంశాల్లో పరిజ్ఞానం భగవంతుని పట్ల విశ్వాసం పెంపొందించుకోవడానికి అవకాశం ఉంటుంది. ఈ యాత్రకు ఆరు నుంచి 8వ తరగతి సంబంధించిన విద్యార్థులు తీసుకెళ్లడం జరిగింది. ఈ విద్యార్థులకు భద్రతాపరమైన అంశాలను చూసుకోవడానికి 12 మంది టీచర్ల బృందం కూడా విద్యార్థులతో కలిసి యాత్రకు బయలుదేరడం జరిగింది.

## ఘనంగా సావిత్రిబాయి పూలే 195 వ జయంతి వేడుకలు..





**జమ్మికుంట,డిసెంబర్ 3 (జనం సాక్షి):** సంఘసంస్కర్త, సామాజిక విప్లవకారిని,ఆధునిక భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయుని, రచయిత్రి నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మాత సావిత్రిబాయి పూలే 195 వ జయంతి ఉత్సవాలు శనివారం రోజున జమ్మికుంట లో మాజీ కౌన్సిలర్ మారేపల్లి బిక్షపతి ఆధ్వర్యంలో బహుజన సామాజిక పరివర్తన వేదిక కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హుజరాబాద్ ఏసిపి మాధవి హాజరై మాట్లాడుతూ మన తెలంగాణ ప్రాంత ఆడపడుచు సావిత్రిబాయి పూర్వికుల మూలాలు నిజమాబాద్ జిల్లా బోధన్, నాందేడ్ పరిసర ప్రాంతాల్లో ఉన్నారు.ఆమెకు 9వ యేటనే 12 సంవత్సరాల మహాత్మ జ్యోతిరావు పూలే తో 1840 లో వివాహం జరిగింది. నిరక్షరాస్యురాలిగా ఉన్న ఆమెకు భర్తనే మొదటి గురువు, ఆయన ప్రోత్సాహంతోనే అక్షరాభ్యాసం చేసి చదువు నేర్చుకొని విద్యావంతురాలైంది,అలాగే భారతదేశం మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు అయింది. పీడిత ప్రజలు ముఖ్యంగా స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలి తరం మహిళ ఉద్యమ కారిని అని అన్నారు.పూణేలో 54 పాఠశాలలను ప్రారంభించి మహిళా విద్యకు మహోన్నతమైన కృషిచేసి విద్య అందరిని ఉన్నతంగా తీర్చిదిద్దుతుందని అందుకే విద్య ఎంతో అవసరం అని అన్నారు. నేడు స్త్రీలు ఉన్నతమైన స్థానాల్లో అంతరిక్ష పరిశోధనలో ఉన్నారంటే దానికి స్ఫూర్తి సావిత్రిబాయి పూలే అని అభివర్ణించారు. అనంతరం మహిళా ఉద్యోగులందర్నీ ఎసిపి శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో జమ్మికుంట పట్టణ సీఐ.రామకృష్ణ, మాజీ మార్కెట్ చైర్మన్,



సహకార సంఘాల జిల్లా మాజీ ఉపాధ్యక్షులు పింగిలి రమేష్, పబ్బు భార్గవి, పూదరి రేణుక శివకుమార్,డాక్టర్ వర్ణ,గుంటి సామ్రాజ్యం, మెప్మా అధికారిని మల్లేశ్వరి,బుడిగ శ్రీకాంత్, సాయిని రవి లతో పాటు ఆశా కార్యకర్తలు, ప్రభుత్వ ఉపాధ్యాయులు, అంగన్వాడీ కార్యకర్తలు, మున్సిపల్ ఉద్యోగినిలతో పాటు సామాజిక కార్యకర్తలు, ఉద్యమకారులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్న ఓదాలలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు పాలాభిషేకం



మంథని, (జనంసాక్షి) : పెద్దపల్లి జిల్లా మంథని మండలంలోని చిన్న ఓదాల గ్రామంలో సర్పంచ్ నాగుల శారద రాజయ్య అధ్వర్యంలో రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు పాలాభిషేకం చేశారు. చిన్న ఓదాల గ్రామంలోని శ్రీ అభ యాంజనేయ స్వామి దేవాలయం కు దూప దీప నైవేద్యం పథకం మంజూరు చేసినందుకు మంత్రి శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ శనివారం గ్రామపంచాయతీ ఆఫీస్ ముందు శ్రీధర్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కమాన్ పూర్‌లో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



మంథని, (జనంసాక్షి) : భారత దేశంలోనే మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి భాయి పూలే 195 వ జయంతి సందర్బంగా పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో శనివారం అఖిల పక్షాల సమక్షంలో జరుగగా చిప్పకుర్తి సత్యనారాయణ సభాధ్యక్షత వహించారు. ఇందులో భాగంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి నాయకులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కమాన్ పూర్ సర్పంచ్ రంగు సత్యనారాయణ, మాజీ సింగిల్ విండో చైర్మన్ ఇనగంటి భాస్కర్ రావు, మత్స్య పారిశ్రామిక సంఘం అధ్యక్షులు గడప కృష్ణమూర్తి, అనవేన లక్ష్మీరాజ్యం, దాసరి గట్టయ్య, శెవ్వశంకర్, అంబటి కనకయ్య, కుక్క చంద్రమౌళి, చిప్పకుర్తి కనకయ్య, బోనాల సత్యం, ఇక్బాల్, నారాయణ, మట్ట రాజయ్య, జంగపెల్లి శ్రీనివాస్, దాసరి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి భవనాని నిర్మిస్తాం సర్పంచ్ చిగురు నరేష్



ముస్తాబాద్ డిసెంబర్ 4 (జనం సాక్షి)ముస్తాబాద్ మండలం బదనకల్ గ్రామంలో సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలు నిర్వహించిన సర్పంచ్ చిగురు నరేష్ ఈ సందర్భంగా మాట్లాడుతూ నూతన సంవత్సర శుభాకాంక్షలు గ్రామ ప్రజలకు అంగన్వాడి నూతన భవనాన్ని నిర్మిస్తాం త్వరలో పనులు ప్రారంభిస్తాం. ప్రభుత్వ పాఠశాలకు పరారీ గోడ కూడా ఏర్పాటు చేస్తాము అధికారుల యొక్క సహాయ సహకారాలు తీసుకొని త్వరలోనే గ్రామంలోని మరింత అభివృద్ధి కార్యక్రమం చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ ఉమారాణి, సుప్రవైజర్ అరవింద, ఉపసర్పంచి ఎనగందుల సుమన్, వార్డు సభ్యులు కోమట అశోక్, పంచాయతీ , ప్రధానోపాధ్యాయురాలు జ్యోతి, గ్రామస్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## విద్యుదాఘాతంతో గేదె మృతి



రామగుండం, జనంసాక్షి :అంతర్గాం మండలంలోని పెద్దంపేట గ్రామంలో శనివారం. పల్లె వెంకటి అనే రైతుకు చెందిన గేదె ప్రమాదవ శాత్తు విద్యుదాఘాతంతో మృతి చెందింది. పశువుల కాపరి శ్రీనివాస్ ఎదావిదిగా గేదెలను మేత కోసం.గ్రామ శివారులోకి తోలుకు పోగా.ఓ రైతుకు చెందిన పొలంలో 11కేవీ విద్యుత్ స్తంభం కిందపడి విద్యుత్ సరఫరా కావటంతో. మేత కోసం వెళ్లిన గేదెకు విద్యుత్ వైర్లు తాకి అక్కడికక్కడే మృతి చెందటంతో. పశువులకాపరి యజమానికి సమాచారం ఇచ్చాడు. బాధిత రైతు సంఘటన స్థలానికి వెళ్లి విద్యుత్ అధికారులకు సమాచారం ఇవ్వటంతో. అధికారులు వచ్చి విద్యుత్ సరఫరాను నిలిపి వేశారు. కాగా గేదె విలువ సుమారు 80 వేయిల వరకు ఉంటుందని. ప్రభుత్వమే ఆర్థికంగా ఆదుకోవాలని బాధితుడు కోరుతున్నాడు. కాగా ఈ విషయమై స్థానిక ఎన్ పీ డి సి ఎల్ ఏఈ అర్జ శంకర్ ను వివరణ కోరగా.ఆ విద్యుత్ లైన్ గత మూడు సంవత్సరాల నుండి విద్యుత్ సరఫరా కావటం లేదని. అది ఎలా జరిగిందో తమకు తెలియదన్నారు. కాగా మృతి చెందిన గేదెకు పశువైద్యాధికారులు స్పందించి పోస్టుమార్టం చేసి నిగ్గు తెల్చాలని బాధిత రైతు కోరుతున్నారు.గేదె స్థానంలో రైతులకు ప్రమాదం సంభవిస్తే బాధ్యులెవరని గ్రామస్తులు విమర్శిస్తున్నారు.

# బ్యాంకుల్లో భద్రతపై గోదావరిఖని సీఐ తనిఖీ

గోదావరిఖని, జనంసాక్షి :ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు భద్రతా చర్యల్లో భాగంగా గోదావరిఖని 1 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న పోలీస్ స్టేషన్ పక్కన ఎస్బిఐ బ్యాంక్, న్యూ అశోక్ థియేటర్ పక్కన యూనియన్ బ్యాంక్, మున్సిపల్ ఆఫీస్ ఎదురుగా ఉన్న హెచ్డిఎఫ్సి బ్యాంక్,రమేష్ నగర్ లోని యూనియన్ బ్యాంక్ లలో, గోదావరి అర్బన్ బ్యాంక్ మున్సిపల్ ఆఫీస్,బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, గోదావరి అర్బన్ బ్యాంక్ మున్సిపల్ ఆఫీస్, ఇండియన్ బ్యాంక్ అలహాబాద్ బ్యాంక్ మార్కండేయ కాలనీ, గాయత్రి బ్యాంక్ లక్ష్మీ నగర్, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ లక్ష్మీ నగర్, ఏటిఎం సెంటర్ లను గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి తనిఖీలు నిర్వహించారు. అదేవిదంగా పోలీస్ స్టేషన్ పరిధిలోని మిగతా బ్యాంకుల్లో భద్రతపై ఎస్ఐ అనూష, క్రైమ్ పార్టీ సిబ్బంది తనిఖీలు నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేట్ బ్యాంకుల్లో, ఏటీఎంల వద్ద తనిఖీలు నిర్వహించారు. నేరా నియంత్రణ ముందస్తు చర్యలలో భాగంగా బ్యాంక్, ఏటిఎం సెంటర్లలో అలారం పనిచేసేలా చూడాలని, అదేవిధంగా హై రిజల్యూషన్ కలిగిన సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలనీ అవి పని చేస్తున్నాయా లేదా తప్పనిసరిగా చెక్ చేయాలనీ సూచించి అందులో రికార్డు అయినా దృశ్యాలు, ఫోటో లు చెక్ చేయడం జరిగింది. ఏదైనా నేరం జరిగినప్పుడు సీసీ కెమెరాలు వలన నిందితులను గుర్తించడానికి, అనుమానాస్పద వ్యక్తులు బ్యాంకు ఏటీఎం పరిసరాల్లో తిరిగినా కూడా గుర్తించే అవకాశం ఉంటుందని సీఐ బ్యాంక్ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ సీసీ టీవీ కెమెరాలు బ్యాంకులు



భద్రత ప్రయోజనాల కోసం కలిగి ఉండాలని సూచించారు. తదనుగుణంగా బ్యాంకు భద్రతాంశాలపై బ్యాంకు ఆవరణ అంతా కవర్ అయ్యేలా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, స్ట్రాంగ్ రూమ్, సెక్యూరిటీ గార్డ్, సీసీ కెమెరాలు, లైటింగ్, సెక్యూరిటీ గార్డ్ ఏర్పాటు, బ్యాంకుల్లో భద్రతా లోపాలు ఉండకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని ఈ సందర్బంగా సూచించారు. బ్యాంక్ కు వచ్చే కస్టమర్ లకు ఎవరైనా ఎక్కువ సమయం బ్యాంక్ లో ఉన్నట్లు అనుమానస్పదంగా అనిపిస్తే సమాచారం చెప్పాలని, బ్యాంకు నుండి డబ్బులు డ్రా చేసుకొని వెళ్లేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కూడా కస్టమర్లకు అవగాహన కల్పించాలని బ్యాంక్ అధికారులకు సీఐ సూచించారు.

# మహిళలు విద్య,రాజకీయ, సామాజిక రంగాల్లో రాణించాలి



రాయికల్ జనవరి 3(జనం సాక్షి ):మండలం లోని రామాజీపేట గ్రామ రామాలయ కళ్యాణ మండపం లో మాజీ సర్పంచ్ వాసరి రవి ఆధ్వర్యంలో గ్రామం లో నూతనంగా ఎన్నికైన మహిళ వార్డు సభ్యులను,ఐకేపీ మహిళ సంఘ ప్రతినిధులను,సి.ఏ లను, ఏ.ఎన్.ఎమ్,ఆశ కార్యకర్తలను ఘనంగా సత్కరించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ...మహిళలు గ్రామ స్థాయిలో ప్రజలకు విశిష్ట సేవలు అందించడం శుభపరిణామం అని,ప్రతి ఒక్క మహిళ తమ పిల్లలను విద్య,సామాజిక,ఆర్థిక, రాజకీయ రంగాల్లో రాణించే విధంగా తీర్చి దిద్దాలని,సావిత్రి బాయి పూలే,ఝాన్సీ రాణి లాంటి స్త్రీ మూర్తులను ఆదర్శ వంతంగా తీసుకోవాలని అన్నారు. మహిళలకు సమాజంలో గౌరవం దక్కినప్పుడే గ్రామాలు అభివృద్ధి పథంలో నడుస్తాయని అన్నారు. అనంతరం మహిళా ప్రతినిధులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమం లో సర్పంచ్ మోహన్, ఉప సర్పంచ్ ఇద్దం సుధీర్ రెడ్డి,వార్డు సభ్యులు ఇద్దం మమత తిరుపతి రెడ్డి,మర్రి కళ్యాణి తిరుపతి యాదవ్,జల, ఏ.ఎన్.ఏం జలజ, ఆశ కార్యకర్తలు నాగిరెడ్డి లత, సూర మమత,వడిగెలా లావణ్య,రామాలయ కమిటీ చైర్మన్ కోల రాజు, గ్రామ నాయకులు దుగ్యాల లక్ష్మీపతి రావు,బేతి వంశీ రెడ్డి, ఇద్దం గంగారెడ్డి,విజయ్, ఐకేపీ సి. ఎ లు కవిత,రఫియా, వార్డు సభ్యులు కంటే భూమేష్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# చదువుల తల్లి సావిత్రిబాయి పూలే 195వ జయంతి



గోదావరిఖని, జనంసాక్షి :ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం గోదావరిఖని పట్టణంలోని తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ భవన్లో చదువుల తల్లి సావిత్రిబాయి పూలే 195వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది, ట్రస్ట్ చైర్మన్ నాతరి రాయమల్లు కన్వీనర్ పులిమోహన్, సీనియర్ హైకోర్టు అడ్వకేట్ గొర్రె రమేష్ ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు, జాతీయ కార్యదర్శి కొంకటి లక్ష్మణ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మైస రాజేష్, కాంపల్లి సతీష్ సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా మాట్లాడారు సావిత్రిబాయి పూలే అణగారిన బహుజన దళిత వర్గాల కోసం విద్యనందించిన మహోన్నత త్యాగమూర్తి అని సావిత్రిబాయి పూలే సేవలను కొనియాడారు , విద్యకు దూరంగా ఉన్న జాతులను చదువు నేర్పించడంలో అనేక అవమానాలకు గురికావాల్సి వచ్చింది అన్నారు తన భర్త జ్యోతిరావు పూలే సహకారంతో అన్ని వర్గాల ప్రజలకు ప్రధానంగా మహిళలకు విద్యను నేర్పించడమే కాక సామాజిక సాంస్కృతిక మార్పు కోసం కృషి చేశారన్నారు, సావిత్రిబాయి పూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కో కన్వీనర్ పంజా అశోక్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ వైస్ చైర్మన్ శనిగరపు రామస్వామి, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం పెద్దపెల్లి జిల్లా కో కన్వీనర్ బాల అంకుష్, గద్దల శశిభూషణ్, ఏఐటీయూసీ నాయకులు ఎం ఏ కరీం, చంద్రశేఖర్ ఆల్ ఇండియా అంబేద్కర్ యువ సంఘం, సింగరేణి ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్, తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్,జిల్లా మున్సిపల్ కార్పొరేషన్, బొచ్చు శంకర్, శనిగరపు చంద్రశేఖర్, బూడిద మహేందర్ యాసర్ల చిరంజీవి, బూడిద సమ్మయ్య, బాదే వెంకటేష్, పెరిక రవి, సురేష్,కాశి పాక రాజమౌళి, తదితరులు పాల్గొన్నారు.

# పద్మశాలీలు రాజకీయంగా ఎదగాలి



### పద్మశాలి ప్రజా ప్రతినిధులకు ఘన సన్మానం

### జిల్లా ఉపాధ్యక్షులు కొలిపాక సత్తయ్య

మంథని, (జనంసాక్షి) : పద్మశాలీలు రాజకీయంగా ఎదగాలని పద్మశాలి సేవా సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొలిపాక సత్తయ్య పిలుపునిచ్చారు. పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలం రొంపికుంట గ్రామం పద్మశాలి భవనంలో కమాన్ పూర్ మండలం పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు, మాజీ సర్పంచ్ కుందారపు బాపు ఆధ్వర్యంలో ఉమ్మడి కమాన్ పూర్ మండలాల పద్మశాలి సామాజిక వర్గానికి చెందిన సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులను అభినందిస్తూ, వారికి ప్రశంస పత్రాలను, పద్మశాలి కులదైవం ఫోటోలు జ్ఞాపికగా అందజేస్తూ, శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిద్దిపల్లి గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన పద్మశాలీలు బంగారు కళ్యాణి - మహేష్ దంపతులు, నాగారం ఉపసర్పంచ్ గా ఎన్నికైన వొడ్నాల శ్రీనివాస్ లతోపాటు వార్డు సభ్యులుగా ఎన్నికైన రొంపికుంటకు చెందిన కుందారపు కవిత-శ్రావణ్, కొండి అనిల్ కుమార్, గొల్లపల్లికు చెందిన కనుకుంట్ల రాజేందర్, సిద్దిపల్లెకు చెందిన బిల్ల వెంకటేష్, మోర అనూష-ప్రశాంత్, మాటేటి ఐశ్వర్య-అఖిల్, కూర్మ శిరీష-సతీష్, కొలిపాక వెంకన్న, జూలపల్లికి చెందిన వేముల సత్యనారాయణ, బండి శంకర్, రామగిరి మండలం లొంకకేసారం గ్రామానికి చెందిన నామని సారయ్య, బండి లక్ష్మి-శంకరయ్య, నామని రామ్మూర్తి, పన్నూరుకు చెందిన తన్నీరు ప్రదీప్, కుంట విజయ్, కుమారి గౌడ వైష్ణవి-సత్తయ్య, బండి అరుణ-శ్రీనివాస్, చందనాపూర్ కు చెందిన భోగే రాజయ్య, సుందిళ్లకు చెందిన శ్రీజా-ప్రశాంత్ లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు, మాజీసర్పంచ్ ఎల్లే రామ్మూర్తి, జిల్లా పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు గుండేటి రాజేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు, రొంపికుంట అధ్యక్షులు కూచన మల్లయ్య, రామగుండం కార్పోరేషన్ ఏరియా పద్మశాలి సేవా సంఘం గౌరవ అధ్యక్షులు మండల సత్యనారాయణ, అధ్యక్షులు చిప్ప రాజేశం, వర్కింగ్ ప్రెసిడెంట్ పిట్ట లక్ష్మినర్సయ్య, ప్రధాన కార్యదర్శి ఆడెపు శంకర్, పోపా జిల్లా అధ్యక్షులు మాటేటి శంకర్, ఉపాధ్యక్షులు మోర శ్రీనివాస్, ఓదెల మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు, మాజీ ఎంపీటీసీ పర్శ రమేష్, అంతర్గాం మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు ఎనగందుల శ్రీకాంత్, గౌరవ అధ్యక్షులు అనుమ లింగయ్య, పద్మశాలి నాయకులు కుందారపు రాములు, బండి రాజనర్సు, బత్తుల సమ్మయ్య, గుండేటి శంకర్, బండి లక్ష్మణ్, రొంపికుంట గ్రామ పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి కుందారపు శంకర్, నాయకులు గుండేటి శంకరయ్య, గుండేటి శ్రీమూర్తి, తౌట బాలకృష్ణ, పడాల మల్లేష్, కుందారపు సతీష్, శేఖర్, మొండయ్య, మల్లేష్, వెంకటేష్, కొండి శంకర్, సంతోష్, వేముల శ్రీనివాస్, రాంపల్లి రవి, మచ్చ అంజయ్య, కొండి సాయి, మాటేటి దామోదర్, కుందారపు పోచాలు, పాల్గొన్నారు.

## వరుస వివాదాలకు అడ్డాగా మారినా జిల్లా కారాగారం




**నిజామాబాద్ బ్యూరో, జనంసాక్షి జనవరి 3:**వరుస వివాదాలతో నిజామాబాద్ సెంట్రల్ జైల్ పరువు ప్రతిష్ట పరాకాష్టకు దిగజారింది.కట్టుదిట్టమైన భద్రతకు, క్రమశిక్షణ కు మారుపేరుగా ఉండాల్సిన జిల్లా కారాగారం ఇప్పుడు వివాదాలకు కేరాఫ్ అడ్రస్ గా మారింది. నాలుగు గోడల మధ్య ఖైదీలు ఉండాల్సిన చోట అధికారులు అక్రమాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తుండడంతో సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తాజాగా జైలులో గంజాయి లభ్యం కావడం కలకలం రేపుతోంది. అసలు దోషులను వదిలేసి ఖైదీలపై ప్రతాపం చూపడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. గత కొంతకాలంగా ఈ జైలులో పనిచేస్తున్న కొందరు అధికారుల పనితీరు చర్చనీయాంశంగా మారింది. గతంలో జైలు భూముల్లో అక్రమ మొరం తవ్వకాలు జరిపించి, నిబంధనల కు విరుద్ధంగా కోట్ల రూపాయలు దండుకున్నారనే ఆరోపణలు వెల్లువెత్తాయి. ఆ సమయంలో కొందరు జర్నలిస్టుల కు కూడా ముడుపులు చెల్లాయనే చర్చ జరగడం కొసమెరుపు.. ఒక ఉన్నతాధికారిపై వచ్చిన లైంగిక వేధింపుల ఆరోపణలు కూడా ఉన్నట్లు సమాచారం. ఇదిలా ఉంటె ఖైదీలతో అధికారులు చాలా దురుసుగా ప్రవర్తిస్తున్నారని, కనీస మానవ హక్కులను కాలరాస్తున్నారనే ఫిర్యాదులు వెల్లువెత్తాయి. కట్టుదిట్టమైన నిఘా, నిరంతరం సి.సి కెమెరాల పర్యవేక్షణలో ఉండే సెంట్రల్ జైలులోకి నిషేధిత మత్తు పదార్థాలు లోపలికి చేరడం అధికారుల వైఫల్యానికి అద్దం పడుతోంది. ఖైదీల వద్ద గంజాయి, సిగరెట్లు, బీడీలు లభ్యం కావడం సంచలనం సృష్టించింది. ఖైదీల వద్ద గంజాయి దొరకగానే చితకబాది మమ అనిపించారు.అసలు ఆ మత్తు పదార్థాలు లోపలికి ఎలా వచ్చాయి? జైలు ప్రధాన ద్వారం వద్ద తనిఖీలను దాటుకుని లోపలికి చేరాలంటే ఎవరెవరి సహకారం ఉందనే అనుమానాలు ఉన్నాయి. ఈ కోణంలో విచారణ జరపకపోవడంపై పలు విమర్శలు వినిపిస్తున్నాయి. జైలు సిబ్బంది ప్రమేయం లేకుండా నిషేధిత గంజాయి, సిగరెట్లు, బీడీలు లోపలికి వెళ్లడం అంత ఆషామాషీ కాదు. గంజాయి సరఫరా వెనుక ఉన్న ఆ అధికారి ఎవరో...వారిని కాపాడుకునేందుకు ఖైదీలపై దాడి చేది కేసును పక్కదారి పట్టించేందుకు ప్రయత్నాలు చేశారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇకనైనా పై అధికారులచే జరిగిన సంఘటన పై పూర్తి విచారణ చేపట్టి, నిషేధిత వస్తువులను రాకుండా, జైలులో మత్తు పదార్థాలను అనుమతించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటే బాగుంటదని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు..

## మంథనిలో ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే వేడుకలు



మంథని, (జనంసాక్షి) : పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆయిలి ప్రసాద ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా కాంగ్రెస్ నాయకులు వారి చిత్రపటాలకి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రిసిటీ బోర్డ్ మెంబర్ శశిభూషణ్ కాచే, మాజీ పాక్స్ చైర్మన్ కొత్త శ్రీనివాస్,ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షులు మంథని సత్యం, బీసీ సెల్ మండల అధ్యక్షులు ఐలి శ్రీనివాస్, సెల్ జిల్లా ఉపాధ్యక్షులు కిసాన్ జి తో పాటు అధిక సంఖ్యలో కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

## పెరిక కుల సంఘం మండల అధ్యక్షులుగా నారాయణ

### నియామకపు ఉత్తర్వులు అందజేసిన జిల్లా అధ్యక్షుడు



**ముత్తారం జనవరి 03(జనంసాక్షి)**ముత్తారం మండల పెరిక కుల సంఘం ముత్తారం మండల అధ్యక్షుడిగా ఖమ్మంపల్లి గ్రామానికి చెందిన అక్కల నారాయణ నియమితులయ్యారు. ఈ మేరకు శనివారం రోజున పెరిక కుల సంఘం జిల్లా అధ్యక్షుడు గోవిందుల ఆనంద్ ఆయనకు నియామకపు ఉత్తర్వులు అందజేశారు.తనను నియమించినందుకు పెరిక కుల సంఘం జిల్లా అధ్యక్షుడు గోవిందుల ఆనంద్, ఉపాధ్యక్షుడు అల్లం తిరుపతి,సోషల్ మీడియా కన్వీనర్ దొమ్మటి రాజులకు అక్కల నారాయణ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా అక్కల నారాయణ మాట్లాడుతూ పెరిక కుల సంఘ అభివృద్ధికి,కుల బాంధవులు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం స్పందిస్తూ పెరిక కులస్తుల సంక్షేమం కోసం జిల్లా కమిటీ,రాష్ట్ర కమిటీలతో కలిసి పనిచేస్తూ ముందుకు సాగుతానని తెలిపారు.

## రుద్రంగి హైస్కూల్‌లో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



**రుద్రంగి జనవరి 3 (జనం సాక్షి)** సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని మహిళా ఉపాధ్యాయ దినోత్సవం వేడుకలను స్థానిక జడ్.పి. హెచ్.ఎస హైస్కూల్లో వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయురాలు అంజలి మాట్లాడుతూ... మహిళలు విద్యను అభ్యసించి వివిధ రంగాల్లో రాణిస్తు,కులవివక్షకు వ్యతిరేకంగా పోరాటం చేసి మహిళల అభ్యున్నతకు కృషిచేసిన మహానీయురాలు సావిత్రిబాయి పూలే అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు సరిత దేవి, సుమతి, వర్కల, మంజుల, బాల లక్ష్మి, అనుష, శ్రీవాణి మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల విముక్తి కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన సావిత్రిబాయి పూలే



**ముస్తాబాద్ జనవరి 4 (జనం సాక్షి)**రాజన్న సిరిసిల్ల జిల్లా బీసీ స్టడీ డైరెక్టర్ జిల్లా వెంకటస్వామి ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాజంలో అసమానతల మీద అలుపెరుగని పోరాటం చేసి, మహిళా హక్కుల కోసం విశేష కృషి చేసిన సావిత్రిబాయి పూలే గారి జయంతి సందర్భంగా వారికివే మా ఘన నివాళులు.ఆమె భారతదేశ మొదటి మహిళా ఉపాధ్యా యురాలు మరియు సామాజిక సంస్కర్త, స్త్రీ, అణగారిన వర్గాల విముక్తి కోసం తన జీవితాన్ని అంకితం చేసి, 1848లో మొట్టమొదటి బాలి కల పాఠశాలను స్థాపించారు, ఆమె వారసత్వం నేటికీ స్ఫూర్తిదాయకం.స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి.స్త్రీల విముక్తి కోసం అహర్నిశలు( శమించిన నాయకి,గొప్పరచయిత్రి.. స్త్రీపురుషులు కులమతాలకతీతంగా విద్యనభ్యసించడం సహజమైన హక్కు ఉంటుందని, అందుకే అందరూ చదవాలి..అందరూ సమానంగా బ్రతకాలి.అని అనునిత్యం తపించిన సామాజిక విప్లవ మాతృమూర్తి సావిత్రిబాయి.నాటి, నేటి సమాజంలో సావిత్రిబాయి ప్రాముఖ్యత గొప్పది. ఈ కార్యక్రమంలో సిబ్బంది, స్టూడెంట్ పాల్గొన్నారు

## కార్పొరేషన్ లో శానిటేషన్ స్పెషల్ డ్రైవ్



**గోదావరిఖని, జనంసాక్షి** :రామగుండం నగర పాలక సంస్థ ఆద్వర్యంలో 4, 5, 28,29,30 డివిజన్లలో రెండవ రోజు శనివారం సానిటేషన్ స్పెషల్ డ్రైవ్ కొనసాగింది. గోదావరి పుష్కర ఘాట్ , గంగా నగర్ ఫ్లై ఓవర్ , భీమయ్య కాలనీ , పవర్ హౌస్ కాలనీ , పాముల పేట , హౌజింగ్ బోర్డు కాలనీ ,లింగాపూర్ , ఇందిరమ్మ కాలనీ తదితర ప్రాంతాల్లో వీధులు ఊడ్చి శుభ్రం చేయడంతో పాటు మురుగు నీటి కాలువల్లో పూడిక తీసి తరలించారు. అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ). రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ , డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. , సానిటరీ ఇన్స్పెక్టర్లు నాగ భూషణం , సంపత్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్ , సి ఓ లు ఊర్మిళ , శ్వేత , ఎకో వారియర్స్ ప్రతినిధి మహేందర్ , ఆర్ పి లు పాల్గొన్నారు. ఆదివారం 1, 6, 7, 8, 24, 31 డివిజన్లలో ఈ స్పెషల్ డ్రైవ్ కొనసాగుతుంది.

## రక్షణ, మౌలిక సదుపాయాలు మెరుగుపరచాలి

### బిఎంఎస్ ఆర్.జీ.1 ఉపాధ్యక్షులు మహేష్



**గోదావరిఖని, జనంసాక్షి :**సింగరేణి జీడికే.ఓసి-5 నుండి 2 ఇంక్లైన్ వరకు గనులలో విధులు నిర్వహించే కార్మికుల ప్రయాణం కోసం నూతన రోడ్డు నిర్మాణం చేపట్టాలని జనరల్ మేనేజర్ లలిత్ కుమార్ కి వినతి పత్రం అందించిన అనంతరం మాట్లాడుతూ రామగుండం ఏరియా. ఓసి-5 నుండి 2ఇంక్లైన్ గనుల వరకు నూతన రోడ్డు సౌకర్యం లైటింగ్ వ్యవస్థను యుద్ధ ప్రతిపాదికన ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. విధులకు వెళ్లే కార్మికులు అనేక రోడ్డు ప్రమాదాలకు గురి అవుతున్నారని, రోడ్డు నిత్యం బొగ్గు లోడ్ లారీలు నడపడం వల్ల దుమ్ము ధూళితో రక్షణ లేకుండా ప్రయాణం కొనసాగించవలసి వస్తుందని అందువల్ల రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని నూతన రోడ్డు నిర్మాణానికి వెంటనే ఆదేశాలు జారీ చేయాలని డిమాండ్ చేశారు.ఈ రోడ్డు గుండా నిత్యం ఓసి-5 నుండి సిహెచ్పి కి బొగ్గు సరఫరా జరుగుతోందని మరియు 2,2ఏ గని సిహెచ్ పి కార్మికులు విధుల వెళ్లుతారని, నూతన రోడ్డు నిర్మాణానికి లైటింగ్ వ్యవస్థ ట్రాఫిక్ లైన్స్ వెంటనే ఏర్పాటు చేయుటకు ఆదేశాలు జారీ చేయాలని డిమాండ్ చేసినారు.ఈ కార్యక్రమంలో ఆర్జీ.2 ఉపాధ్యక్షులు వడ్డెపల్లి కుమార్, కార్యదర్శి సాయవేణి సతీష్, ట్రెజరర్ నర్సింహులు,పిట్ కార్యదర్శులు పుప్పాల నాగేంద్రప్రసాద్,చెన్న సతీష్,అనిల్,ప్రసాద్, వేణు తదితరులు పాల్గొన్నారు.

## వైద్యుల నిర్లక్ష్యం.. నిండు బాలింత మృతి



**గంభీరావుపేట జనవరి 03 (జనం సాక్షి)**ఇద్దరు పాపలకు జన్మనిచ్చి వైద్యుల నిర్లక్ష్యం ఒక నిండు బాలింత మృతి చెందిన ఘటన రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం లింగన్నపేట గ్రామంలో రొడ్డ సౌజన్య అలియాస్ (తమ్మనవేణి సౌజన్య ) వయస్సు23 భర్త తమ్మనవేణి భానుచందర్ లు రెండు సంవత్సరాల క్రితం పెద్దల సమక్షంలోనే ప్రేమ వివాహం చేసుకున్నారు, అయితే గత నెల డిసెంబర్ 24వ తేదీ బుధవారం రోజున, సిరిసిల్ల ప్రభుత్వ ఆసుపత్రిలో ఉదయం 8:52 నిముషాలకు మొదటి పాప, 8:55 నిముషాలకు రెండవ పాప జన్మించారు, తదనంతరం సిరిసిల్ల ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు సౌజన్యకు రక్తం తక్కువగా ఉందని కరీంనగర్ లోని పెద్ద ఆసుపత్రికి తీసుకెళ్లాలని సూచించడంతో హుటాహుటిన కరీంనగర్ ప్రతిమ హాస్పిటల్ కి తీసుకెళ్లి అదేరోజు సాయంత్రం6:00 గంటలకు హాస్పిటల్లో అడ్మిట్ చేశారు, పది రోజుల ట్రీట్మెంట్ తర్వాత ఈరోజు ఉదయం సౌజన్య మరణించినట్లు ప్రతిమ హాస్పిటల్ వైద్యులు తెలిపారు, ఆరోగ్యవంతమైన ఇద్దరు కవల పిల్లలకు జన్మనిచ్చిన తల్లి సౌజన్య(23) మృతి చెందడం సిరిసిల్ల ప్రభుత్వ ఆసుపత్రి వైద్యుల నిర్లక్ష్యమే ఇందుకు కారణమని కుటుంబ సభ్యులు బంధువులు ఆరోపిస్తున్నారు, దీనికి కారణమైన వారిపై చట్టబద్ధమైన తగు చర్యలు తీసుకోవాల్సిందిగా బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కుటుంబ సభ్యులు బంధువులు కోరారు.

## గ్రామ అభివృద్ధికై కృషి చేస్తా

### సర్పంచ్ పోతవేణి నారాయణ గౌడ్



**మల్లాపూర్ జనవరి03 (జనంసాక్షి)** మండలంలోని సాతారం గ్రామంలో మంగళవారం రోజున వార సొంత ప్రారంభించిన సందర్భంగా ఈరోజు మార్కెట్ యార్డులో మహిళలకు ఇబ్బంది కలగకుండా రాత్రి సమయంలో మహి ళలకు ఇబ్బంది కలగకుండా ఎల్ఈడి బల్బులను అమర్చారు ఈ సందర్భంగా సర్పంచ్ పూత వేణి నారాయణ గౌడ్ మాట్లాడుతూ గ్రామంలోని జరిగే వారసంతాకు, చుట్టుపక్కల గ్రామాల నుండి వచ్చే ప్రతి ఒక్కరికి సదుపాయాన్ని వినియోగం చేసుకోవాలని అలాగేప్రతి ఒక్కరూ సహకరించాలని గ్రామాన్ని అభివృద్ధి చేయటానికి అందరు కలిసికట్టుగా పనిచేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి వినోద్ కుమార్, పంచాయతీ సిబ్బందిగ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

## జూలపల్లిలో పోషణ్ అభియాన్

### పాల్గొన్న సర్పంచ్, ఉప సర్పంచ్‌లు

**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలం జూలపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని అంగన్వాడి స్కూల్లో పోషన్ అభియాన్ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జూలపల్లి సర్పంచ్ పోలుదాసరి వనిత సాయికుమార్, ఉప సర్పంచ్ గడ్డం రాజమహేందర్ చేతుల మీదుగా కోడిగుడ్లు, పాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి అంబటి శంకర్, అంగన్వాడీ టీచర్ తీగల పద్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సావిత్రిబాయి పూలే జయంతి

### మహిళా ఉద్యోగులందరికీ సన్మానం చేసిన ప్రిన్సిపాల్




**గోదావరిఖని, జనంసాక్షి :**స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహిళా సాధికార విభాగం, చరిత్ర విభాగం మరియు తెలుగు విభాగం వారు సంయుక్తంగా శనివారం తెలంగాణ మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా మొదట ప్రిన్సిపల్, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు క్రాంతిజ్యోతి సావిత్రిబాయి పూలే చిత్రపటానికి భక్తి శ్రద్ధలతో పూల మాలను సమర్పించారు. ఈ సమావేశానికి కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య జై కిషన్ ఓఝా గారు అధ్యక్షత వహించగా, మహిళా సాధికార విభాగం కోఆర్డినేటర్ డా జి శారద ×క్రాంతి జ్యోతి× సాహస మహిళ, ధైర్యవంతురాలు, సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే జీవిత చరిత్రను సంక్షిప్తంగా వివరించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ – సమ సమాజ నిర్మాణంలో విద్య ఎంతో ప్రముఖ పాత్ర వహిస్తుంది అన్నారు. సావిత్రిబాయి పూలే వివాహానంతరం చదువుకొని భారతీయ సమాజంలో ×క్రాంతి జ్యోతి× ని వెలిగించింది అన్నారు. తన ఆలోచనల్ని ఆచరణలో పెట్టి భర్త జ్యోతిబా పూలే ఇచ్చిన స్ఫూర్తితో మహిళా విద్యా రంగంలో విప్లవాత్మకమైన మార్పుకు నాంది పలికారన్నారు. మన ప్రత్యక్ష చదువుల తల్లి సరస్వతి సావిత్రిబాయి పూలే మనకు ఎంతో ఆదర్శవంతమైన మహిళ అన్నారు. తదనంతరం ఖని ప్రభుత్వ కళాశాలలో పని చేస్తున్న మహిళా ఉద్యోగులందరికీ పుష్ప గుచ్చం అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమాన్ని వైస్ ప్రిన్సిపల్ ఏ సాంబశివ రావు నిర్వహించగా, మహిళా సాధికార విభాగం సభ్యురాలు డా. డి. కిరణ్మయి వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ క్లబ్ సెక్రటరీ డా. జీ సుబ్బారావు, తెలంగాణ ప్రభుత్వ బెస్ట్ టీచర్ అవార్డ్ గ్రహీత డా. పి శంకరయ్య, ఎన్. ఎస్. ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్ డా ఎం. నరేష్, ఎన్. సీ. సీ. ఏ ఎన్. ఓ లెఫ్టినెంట్ బి తిరుపతి, పి సవిత, పి శ్రీదేవి, వి ఆంజనేయులు, డా. అజయ్ కుమార్, డా. ఏ సురేష్, డా జీ రామకృష్ణ, కే. కిరణ్ కుమార్, కంప్యూటర్ సైన్స్ డా. వి నరేష్ డా. బి. రవీందర్, సముద్రాల సమత, జీ ప్రత్యూష, ఎస్. శ్రీలత, పి ఉషా రాణి, కే. జలజ, షకూర్, అరవింద్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం. కల్వకుంట్ల గోపాల్ రావు



**ముస్తాబాద్ జనవరి 4 (జనం సాక్షి)** ముస్తాబాద్ బీఆర్ఎస్ పార్టీ మండల కార్యాలయంలో రైతుబంధు మాజీ అధ్యక్షులు కల్వకుంట్ల గోపాల్ రావు మాట్లాడుతూ.కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు యూరియా అందించడంలో మరోసారి విఫలమైందని. యూరియా ఆప్ పేరుతో మరోసారి మోసం చేసే ప్రయత్నం చేస్తుందని, ప్రభుత్వం పోయిన వర్షాకాలం పంటకు రైతులకు సరైన సమయంలో యూరియా అందించపోవడంతో పంట దిగుబడి రాక నష్టపోవడం జరిగింది. ఈసారి కూడా మళ్లీ రైతులు యూరియా కొరకు పిఎసిఎస్ సెంటర్ ల దగ్గర, షాపుల దగ్గర లైన్లు కట్టడం వల్ల మరోసారి ప్రభుత్వ వైఫల్యం బయటపడుతుందని, భయపడి యూరియా యాప్ పేరుతో కాంగ్రెస్ రైతుల్ని వంచించే ప్రయత్నం చేస్తున్నది. పేద, మధ్యతరగతి, చిన్న సన్నకారు రైతులకు స్మార్ట్ ఫోన్ లు లేక, అవి ఉన్నా కొంతమందికి వాడరాక ఈరోజు ఈ యాప్ లో యూరియా బుక్ చేసుకోవడం రాక తీవ్రంగా ఇక్కట్లు పడుతున్నారు. ప్రభుత్వము వెంటనే అప్ ఆలోచనను విరమించుకొని, రైతులందరికీ యూరియా సక్రమంగా అందుబాటులోకి తీసుకువచ్చి, యూరియా అందించాలి. లేని పక్షంలో బీఆర్ఎస్ పార్టీ రైతుల పక్షాన ప్రభుత్వంపై మరోసారి యూరియా పోరాటం చేయడానికి సిద్ధమవుతమన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు ఎద్దండి నర్సింహారెడ్డి, నూతన సర్పంచులు మాచెట్టి లక్ష్మణ్ గుప్త, చిగురు నరేష్, బొమ్మెన ఆంజనేయులు, కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షుడు మెంగని మనోహర్, యూత్ మండల అధ్యక్షుడు శీలం స్వామి, గూడూరి భరత్, కొప్పు లక్ష్మణ్, విద్యార్థి విభాగం మండల అధ్యక్షుడు యండి. నవాజ్, ఎనగందుల నర్సింలు, ఎండి జహంగీర్, చిలువేరి ప్రశాంత్, దినేష్, కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

## జనని యూత్ సొసైటీ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



**బోధన్, జనవరి 3 ( జనంసాక్షి ) :** బోధన మండలంకల్దుర్కి గ్రామంలో జనని యూత్ సొసైటీ ఆధ్వర్యంలో శనివారం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లలకు నోట్స్ బుక్స్ ను పంపిణీ చేయడంతో పాటు మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ప్రతీ ఒక్క విద్యార్థులు సావిత్రిబాయి పూలే స్ఫూర్తిగా తీసుకొని ఆమె సమాజానికి చేసిన సేవా కార్యక్రమాలను కొనియాడారు. బాల్య వివాహాలపై అలుపెరుగని పోరాటం చేసిన వ్యక్తి అని, స్త్రీల అభ్యున్నతి హక్కుల కోసం తపించిన మహిళా మూర్తి అని జీవితమంతా శ్రీవిద్య కై వెచ్చించిన చైతన్య శీలి అని దేశంలో తొలి బాలికల పాఠశాలను ప్రారంభించిన తొలి మహిళ అన్నారు. దేశంలోనే తొలి మహిళ ఉపాధ్యాయురాలు, సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే సేవలను నెమరు వేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగయ్య, ఉప సర్పంచ్ బుర్రల జ్యోతి, గ్రామ సెక్రెటరీ సునీత, గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ గంగాధర్, వార్డు మెంబర్లు చంద్రకాంత్, మహేష్, అశోక్, సారిక, జనని యూత్ సభ్యులు సత్యనారాయణ, బాలు, సతీష్, రమేష్ ,శంకర్, అంగన్వాడీ టీచర్స్, ఉపాధ్యాయులు, విద్యార్థులు , యువకులు తదితరులు పాల్గొన్నారు.

## నాగారం పాలకవర్గానికి ఆత్మీయ సన్మానం

**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలంనాగారం గ్రామ పంచాయతీ నూతన పాలకమండలి గ్రామ సర్పంచ్ పొనగంటి కుమార్, ఉపసర్పంచ్ వోద్నాల శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి ఇట్టవేన శైలజ, కొంపల్లి తిరుమల, పోగుల లక్ష్మణ్, చిగురు రవి, చిప్పకుర్తి కొమురమ్మ , బొంకూరి సురేష్ , బత్తిని నాగమణి లకి మధ్యాహ్న భోజన విరామ సమయంలో ప్రాథమికోన్నత పాఠశాల నాగారం ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ్యనీ ఉపాధ్యాయ బృందం శాలువాలు కప్పి, విద్యార్థిని విద్యార్థులు పుష్ప గుచ్చాలతో స్వాగతం పలుకగా ఆత్మీయ సన్మాన చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు వారితల్లిదండ్రులు పాల్గొన్నారు.





## మాదిగ మిత్రమండలి ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

**సుల్తానాబాద్,జనవరి 03(జనంసాక్షి) :**
సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు మాదిగ మిత్రమండలి రాష్ట్ర ఉపాధ్యక్షులు కోటగిరి పాపయ్య ఆధ్వర్యంలో ఆమెచిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాదిగ మిత్ర మండలి పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు అంబేద్కర్ జాతీయ అవార్డు గ్రహీత సంతోష్ పాల్గొని, వారు మాట్లాడుతూ సావిత్రిబాయి పాఠశాలకు వెళ్లే దారిలో ఆమె పడ్డ కష్టాలు వర్ణనాతీతమన్నారు. అనగారిన వర్గాల పిల్లలు చదువుకునేలా పూణేలో బిడే వాడాలో మొట్టమొదటి బాలికల పాఠశాలలను స్థాపించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంగ రాజయ్య ప్రభుదాస్ సతీష్ తిరుపతి శంకరయ్య కనకయ్య రాజయ్య మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## మాదిగ మిత్రమండలి ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



**సుల్తానాబాద్,జనవరి 03 (జనం సాక్షి) :**
సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు మాదిగ మిత్రమండలి రాష్ట్ర ఉపాధ్యక్షులు కోటగిరి పాపయ్య ఆధ్వర్యంలో ఆమెచిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాదిగ మిత్ర మండలి పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు అంబేద్కర్ జాతీయ అవార్డు గ్రహీత సంతోష్ పాల్గొని, వారు మాట్లాడుతూ సావిత్రిబాయి పాఠశాలకు వెళ్లే దారిలో ఆమె పడ్డ కష్టాలు వర్ణనాతీతమన్నారు. సనాతన వాదులు అగ్రవర్ణాలు సావిత్రిబాయిని తీవ్రంగా హింసించారని, అయినా కానీ మహిళా ఉపాధ్యాయురాలుగా, సామాజిక సంఘసంస్కర్తగా, ఆమె చేసిన కృషి మరువలేనిది అన్నారు. ఈ కార్యక్రమంలో మంగ రాజయ్య ప్రభుదాస్ సతీష్ తిరుపతి శంకరయ్య కనకయ్య రాజయ్య మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎడపల్లిలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి

**ఎడపల్లి, జనవరి 3 ( జనంసాక్షి ) :**
ఎడపల్లి మండల కేంద్రంలో గల అంబేద్కర్ విగ్రహం వద్ద దేశ మొట్ట మొదటి మహిళా ఉపాధ్యాయురాలు , క్రాంతిజ్యోతి సావిత్రి భాయి పూలే 195వ జయంతిని డల్లా సిద్ధార్థ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పూలే దంపతుల చిత్రపటానికి పూలమాలలు వేసి సావిత్రి భాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డల్లా సిద్ధార్థ్ మాట్లాడుతూ, ఈ దేశంలో బడుగు బలహీన వర్గాల ప్రజలకు మొట్ట మొదటిసారి చదువు నేర్పిన పుణ్య దంపతులు పూలే అన్నారు. కావున వారి సేవలను గుర్తించి కేంద్ర ప్రభుత్వం పూలే దంపతుల జయంతులను జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం గా అధికారికంగా ప్రకటించిన వారి ఋణం తీర్చుకోవాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ ప్రజలు పూలే దంపతుల ఆశయాల కోసం పని చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం సభ్యులు గంగా ప్రసాద్, మచ్చురి గోవర్ధన్, పులి శివ, అవినాష్, ఉమేష్, విష్ణు, బాలాజీ, శృతి, నాని తదితరులు పాల్గొన్నారు.





## జాతీయ మహిళా ఉపాధ్యాయుల దినోత్సవం టీజీ ఎస్ డబ్ల్యూ ఆర్ డి సి కళాశాలలో

**సదా శివనగర్ జనవరి 3 (జనంసాక్షి)**
సావిత్రిబాయి పూలే జన్మదినం సందర్భంగాటీజీఎస్‌డబ్ల్యూఆర్‌డీసీడబ్ల్యూ కళాశాల, కామారెడ్డిలో కళాశాల ప్రిన్సిపాల్ డా. సి. శోభారాణి గారి అధ్యక్షతన, ఎన్ఎస్ఎస్, సాంస్కృతిక కమిటీ, అధ్యాపకులు మరియు విద్యార్థినీల సమక్షంలో సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా విద్యకు మార్గదర్శకురాలైన, సామాజిక సంస్కరణలలో కీలక పాత్ర పోషించిన తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే గారి సేవలను స్మరించుకుంటూ, వారి ఆశయాలు నేటి యువతకు స్ఫూర్తిదాయకమని వక్తలు పేర్కొన్నారు. మహిళా సాధికారత, విద్యా ప్రాధాన్యత, సామాజిక సమానత్వంపై అవగాహన కల్పించడమే ఈ ప్రత్యేక దినోత్సవం ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా ప్రసంగాలు, నివాళులర్పణ తదితర కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.

## "పంచాయతీల అభివృద్ధితోనే గ్రామస్వరాజ్యం సాధ్యమవుతుంది!

### ఎంపీడీఓ సంతోష్ కుమార్



**సదాశివనగర్, జనవరి3(జనం సాక్షి):**
పంచాయతీల అభివృద్ధితోనే గ్రామస్వరాజ్యం సాధ్యమవుతుందని సదాశివనగర్ ఎంపీడీఓ సంతోష్ కుమార్ అన్నారు. శనివారం మండలంలోని వజ్జపల్లి తాండ సర్పంచ్ సంధ్య-విజయ్ కుమార్ ఆధ్వర్యంలో గ్రామసభను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో ఎంపీడీఓ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి పాపిరెడ్డి సమావేశ ఏజెండాను సభ్యులకు చదివి వినిపించారు. అనంతరం మాట్లాడుతూ...ప్రతి సభ్యుడు పంచాయతీ అభివృద్ధిపై దృష్టిసారించలన్నారు. గ్రామాల అభివృద్ధితోనే ప్రగతి సాధ్యమవుతుందని అన్నారు. గ్రామాభివృద్ధిపై కీలకమైన నిర్ణయాలు తీసుకునేందుకు ప్రతి మూడు నెలలకోసారి గ్రామసభ నిర్వహించాలన్నారు. గ్రామాల్లో ఏ పనులు నిర్వహించాలన్నా గ్రామ పంచాయతీల్లో తీర్మానాలు చేసి పనులు ప్రారంభించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రవీందర్, వార్డు సభ్యులు అశోక్, లక్ష్మణ్, లలిత, లక్ష్మి,పన్ని,నాజీ,దేవిసింగ్,నాయకులు గంగారాం నాయక్, సురేందర్, దూమ,దశరథ్,మురలి,సరించంద్,భాస్కర్,పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు,ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.



## పవర్లూమ్ సమస్యల్ని అసెంబ్లీలో చర్చించాలి

### సిపిఐ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సాంబశివరావుకు వినతి పత్రం

**సిరిసిల్ల టౌన్ జనవరి 3 (జనంసాక్షి)**
సిరిసిల్ల పవర్ లూమ్ వస్త్ర పరిశ్రమలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై అసెంబ్లీలో చర్చించాలని కోరుతూ సి.పి.ఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుకు చేనేత పవర్లూమ్ కార్మిక సంఘ రాష్ట్ర అధ్యక్షుడు పంతం రవి ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా పంతం రవి మాట్లాడుతూ నేత కార్మికుల పేరు చెప్పి గత ప్రభుత్వం, అధికారంలో ఉన్న ప్రభుత్వం యజమానులకు లబ్ధి చేకూర్చే విధంగా వ్యవహరిస్తున్నాయని అన్నారు, కార్మికులకు ఉన్నటువంటి 10% యారన్ సబ్సిడీని కాంగ్రెస్ ప్రభుత్వం ఎత్తివేయడం సరైంది కాదన్నారు. స్వయంగా ప్రభుత్వం ప్రారంభించిన యారన్ డిపోలో గత నెల రోజుల నుండి యారన్ లేదని, ఇది పెద్ద యజమానులకు లబ్ధి చేకూర్చే విధంగా ఉందని మండిపడ్డారు. పవర్లూమ్ కార్మికుల సమస్యలపై వెంటనే అసెంబ్లీలో చర్చించి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో సోమ నాగరాజు, గాజుల లింగం, రాయమల్లు, మండల వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



**ఆర్మూర్,జనవరి 3 (జనంసాక్షి):**
ఆర్మూర్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద దళిత,బహుజన,ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సావిత్రి బాయి పూలే 195 వ జయంతి వేడుక లను ఉస్మానియా యూనివర్సిటీ జేఏసీ అధ్యక్షులు అంగరి ప్రదీప్ అధ్యక్షతన శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఈఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు,ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్ ఈరవత్రి రాజశేఖర్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం జీవితాంతం పోరాటం చేసిన సామాజిక సంఘ సంస్కర్త,సామాజిక మహిళ వైతాళికురా లని,స్త్రీ విద్య కోసం పాటుబడిన జ్ఞాన వనిత,భారత దేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు చదువుల తల్లి సావిత్రి భాయి పూలే స్ఫూర్తితో నేటి విద్యార్థులంతా తమ లక్ష్యాలను సాధించుకోవాలని పిలుపునిచ్చారు. సీనియర్ దళిత, బహుజన నాయకులు కొక్కెర భూమన్న,ఆర్మూర్ సురేశ్,షెట్పల్లి నారాయణ,గొల్లపల్లి శ్రీనివాస్ గౌడ్,గంగాధర్ గౌడ్ లు మాట్లాడుతూ సావిత్రి బాయి పూలే జయంతి రోజును ప్రభుత్వం అధికారికంగా మహిళ ఉపాధ్యాయ దినోత్సవం గా ప్రకటించడన్ని గొప్ప శుభపరిణామంగా పేర్కొన్నారు.ఎమ్మార్పీఎస్ జిల్లా మాజీ అధ్యక్షుడు మైలారం బాలు మాట్లాడుతూ సావిత్రి బాయి పూలే జీవిత చరిత్రను పాఠ్య పుస్తకాలలో సంపూర్ణంగా ఉండేటట్లు ప్రభుత్వం చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దళిత బహుజన సంఘాల నాయకులు పింజ సుదర్శన్,పులి గంగా ధర్, పింజ పెద్ద భోజన్న, లింగన్న,చిటుమాల నగేష్, హేమంత్, ఇందరపు రాజు,కొంతం మురళీధర్,పూర్ణ,రచర్ల సాయిరాం, రొడ్డ సాయన్న, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే జీవిత చరిత్రను ప్రతి విద్యార్థిని తెలుసుకోవాలి

**కమ్మర్పల్లి 03 జనవరి (జనంసాక్షి)**



మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో కమ్మర్పల్లి మండల అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో చదువుల తల్లి సావిత్రిబాయి జయంతి వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏ వై ఎస్ గౌరవాధ్యక్షులు పాలేపు నర్సయ్యా మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే లాంటి చరిత్రలో విద్యార్థినులు ఇప్పటినుంచే తెలుసుకోవాలని సూచించారు. మండల అధ్యక్షుడు సుంకరి విజయ్ మాట్లాడుతూ భారతదేశపు మొదటి మహిళా ఉపాధ్యాయురాలు చదువుల తల్లి సావిత్రిబాయి పూలే భారతదేశ చరిత్రలో ఒక గొప్ప చరిత్ర కాబట్టే ఈరోజు ఇక్కడ ఆ తల్లి జయంతిని జరుపుతున్నట్లు గుర్తు చేశారు. ఈ సందర్భంగా కస్తూర్బా గాంధీ మహిళా ఉపాధ్యాయులకు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల ఏవైఎస్ సలహాదారు తెడ్డు రమేష్,కార్యవర్గ సభ్యులు లెక్చరర్ సాయన్న, మేకల శ్రీకాంత్,గుర్రం నరేష్,వినయ్, గుర్రం సాగర్,ప్రజాపంత కార్మిక సంఘం నేత సారా సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**పెద్ద కొడప్గల్ జనవరి 03 (జనంసాక్షి):**
పెద్ద కొడప్గల్ మండల కేంద్రంలో శనివారం ఎస్సై అరుణ్ కుమార్ యాదవ్ ఆదేశాల మేరకు పోలీసులు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. ప్రస్తుత సమాజంలో సైబర్ నేరాలు అధికంగా జరుగుతున్నాయని, ప్రజలు సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గుర్తు తెలియని వ్యక్తులకు నేరుగా గాని, చరవాణి ద్వారా గాని వ్యక్తిగత సమాచారం తెలుపవద్దని సూచించారు. సోషల్ మీడియాలో వచ్చే మోసపూరితపు లింకులను ఓపెన్ చేయవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది రమేష్, లాల్ సింగ్ ఉన్నారు.

## బోధన్ మారుతి మందిరం దుకాణంకు వేలం

**బోధన్, జనవరి 3 ( జనంసాక్షి ) :**
బోధన్ మారుతి మందిరం సముదాయంలోని 1వ నంబరు దుకాణముకు లీజు లైసెన్స్ వేలంపాటను నిర్వహించారు. ఈ వేలం పాటకు 8 మంది హాజరవ్వగా ముగ్గురు డిపాజిట్ చెల్లించి, వేలంపాటలో పాల్గొన్నారు. హెచ్చుపటాదారుగా బోధన్ కు చెందిన పి రాజు నెలకు 7900/-ల కిరాయి చొప్పున రెండు సంవత్సరాలకు గాను పాట పాడినారు. ఈ పాట వివరములను దేవదాయ శాఖ ఉప కమిషనర్ కు ఆమోదం కొరకు పంపారు. వేలంపాటకు ఎవరు ముందుకు రాకపోవడంతో రెండు సార్లు వాయిదా వేయడం జరిగినది. ఈ వేలంపాటలో దేవాదాయశాఖ అధికారి చిన్నయ్య, గుండేటి శంకర్, అర్చకులు ప్రవీణ్ శర్మ, సిబ్బంది సుధాకర్, పతాదారులు, ఆలయ ఈఓ రాములు పాల్గొన్నారు.





## సీఎం ఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీ

**సదా శివనగర్ జనవరి 3 (జనంసాక్షి)**
సదాశివనగర్ మండల కేంద్రంలోని సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంచడం జరిగింది. ఇందులో మాజీ వైస్ ఎంపీపీ గాదరి శ్రీనివాస్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ వడ్ల రాజేందర్, ఏఎంసి డైరెక్టర్ అస సురేష్ ,ఉప సర్పంచ్ ప్రవీణ్, కట్కే రమేష్ ,వార్డు సభ్యులు మామిడాల స్వామి, అస రాజు నల్ల శ్రీనివాస్ రెడ్డి, చిందం రాజయ్య, ఉప్పల సుధాకర్, వంగిటి దశరథ్ రెడ్డి, కుంట సుదర్శన్, పోలబోయిన నరేష్, బంజ ప్రభు లింగం, ఫయాజ్ బాయకాడి ,శ్రీకాంత్ తడిగం రవి, పోసాని నారాయణ, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### మిషన్ భగీరథ నీళ్లు గ్రామానికి రావాల్సిందే
### పోచారం గ్రామ తొలి సమావేశంలో పాలకవర్గ తీర్మానం

**ఎడపల్లి, జనవరి 3 ( జనంసాక్షి) :**
ఎన్నో ఏళ్లుగా పోచారం గ్రామస్తులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య అయిన మిషన్ భగీరథ నీళ్లు గ్రామానికి రావాల్సిందేనని శనివారం జరిగిన పోచారం గ్రామ పాలకవర్గం తీర్మానించారు. నేడు జరిగిన పాలకవర్గపు మొట్టమొదటి సమావేశం సర్పంచ్ నీరడి జ్యోతి రవికుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ మేరకు మిషన్ భగీరథ, మంచినీళ్లు, పారిశుద్ధంపై చర్చించారు. అనంతరం గ్రామానికి మిషన్ భగీరథ మంచినీళ్లు రాకపోవడంపై సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తో పాటు ఉప సర్పంచ్, వార్డు మెంబర్లు, పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.





### ఓటరు జాబితాను సవరించాలని బిజెపి ఆధ్వర్యంలో
## బోధన్ సబ్ కలెక్టర్ కు వినతి

**బోధన్, జనవరి 3 ( జనంసాక్షి ) :**
బోధన్ పట్టణంలోని మునిసిపల్ ఓటర్ జాబితాను సవరించాలని శనివారం బోధన్ బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ వికాస్ మహతోకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా భాజపా పట్టణ అధ్యక్షులు పసులొటి గోపి కిషన్ మాట్లాడుతూ, బోధన్ పట్టణంలో 2026 మున్సిపల్ ఎలక్షన్స్ దృష్ట్యా ఓటరు జాబితాలో ఉన్నటువంటి లోపాలను సరి చెయ్యాలన్నారు. మున్సిపల్ పరిధిలో ఉన్నటువంటి అధికారిక ఇంటి నంబర్లు కాకుండా, అస్సలు ఇంటి నెంబర్ లేని 70 ఓట్లు నమోద య్యాయన్నారు. కొత్తగా 18 సంవత్సరాలు నిండిన వారికి ఓటు హక్కు కల్పించాలని, ఒక వార్డు నుండి జెన్యూన్ గా ఉన్న ఓటర్లను వారి వార్డుకి తొందరగా బదిలీ చెయ్యాలని కోరారు. దొంగ ఓట్లను కట్టడి చేయడంతో పాటు అలాంటి ఓట్లను వెంటనే తొలగించాలన్నారు. ఈ విషయాలపైన సబ్ కలెక్టర్ సానుకూలంగా స్పందించినట్లు బిజెపి నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో భాజపా మాజీ అధ్యక్షులు కొలిపాక బాలరాజు, మాజీ కౌన్సిలర్లు మాసిని వినోద్ కుమార్, సుధాకర్ చారి, మిద్దెల రామరాజు, భాజపా పట్టణ ప్రధాన కార్యదర్శులు రాజులదేవి పవన్ కుమార్, మీర్జాపురం అరవింద్, ఉపాధ్యక్షులు జోర్రిగల రవీందర్, గాదె సందీప్ మరియు కందికట్ల వాసు, పెరిక వెంకటేష్, గుంత గంగాధర్, కస్ప లింగం, రాజు, బొడ్డు సురేష్, చరణ్ చింటూ, తదితరులు పాల్గొన్నారు.

## కొత్త సంవత్సరం సందర్భంగా జిల్లా కలెక్టర్‌ను కలిసిన అధికారులు

**మంథని, (జనంసాక్షి) :**
పెద్దపల్లి జిల్లా కేంద్రంలో శనివారం జిల్లా పాలనకు సంబంధించిన కీలక అధికారులు కొత్త సంవత్సరం సందర్భంగా జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్ విభాగాలకు చెందిన అధికారులు 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి, జిల్లా స్థాయి అధికారులు, మండల పంచాయతీ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు సమిష్టిగా పాల్గొని, కొత్త ఏడాదిని సద్వినియోగం చేసుకుంటూ జిల్లా అభివృద్ధికి మరింత కృషి చేయాలని సంకల్పం వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ బాధ్యతా యుతంగా పనిచేస్తూ జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా పని చేయాలని అధికారులను ప్రోత్సహించారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి వీరబుచ్చయ్యతో పాటు జిల్లా స్థాయి అధికారులు దేవకీదేవి, కొమురయ్య పాల్గొన్నారు. అలాగే మండల పంచాయతీ అధికారులు అనిల్‌రెడ్డి, సుదర్శన్, కిరణ్, షబ్బీర్, సౌమ్య, మౌనిక, పవన్, రమేష్, సమిరెడ్డి, వేణు, సూరి, ఆరిఫ్ హాజరయ్యారు. పంచాయతీ కార్యదర్శులు నిశాంత్, అంజద్, సంతోష్, రవి, ఇతర సిబ్బంది, ఆపరేటర్లు పాల్గొన్నారు.



## జిల్లాలో ఏక కాలములో పాత నేరస్తులను/అనుమానితులను తనిఖీ చేసిన అధికారులు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 3 (జనం సాక్షి)**
పాత నేరస్తులను తనిఖీలను స్వయంగా పరిశీలించిన జిల్లా ఎస్పీ యం రాజేష్ చంద్ర ఫీల్డ్ లెవెల్ చెకింగ్ లో పాల్గొన్న యస్ఐ, ఇన్స్పెక్టర్స్, డియస్పి మరియు అడిషనల్ ఎస్పీ.దేవునిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని రామేశ్వర్‌పల్లి గ్రామం షాఫీపూర్ తండాలో గతంలో దొంగతనాలకు పాల్పడిన సస్పెక్ట్ షీటర్లను జిల్లా ఎస్పీ స్వయంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారిని పాపిలాన్ డివైస్ ద్వారా వారిని అక్కడే చెక్ చేయడం జరిగింది. గతంలో వారు చేసిన దొంగతనాల వివరాలు, ప్రస్తుతం వారు ఏ పని చేస్తున్నారో, ఎలా జీవనం సాగిస్తున్నారో మరియు సస్పెక్ట్ తల్లిదండ్రులతో జిల్లా ఎస్పీ స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అలాగే వారి పిల్లలపై షీట్లు ఎందుకు ఓపెన్ చేయాల్సి వచ్చిందో వివరించారు. భవిష్యత్తులో మళ్లీ ఇలాంటి నేరాలకు పాల్పడకుండా తల్లిదండ్రులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని సూచించారు. అదేవిధముగా ఇకపై సత్ప్రవర్తనతో, ఎలాంటి నేరాలు చేయకుండా ఉంటే షీట్ తొలగించే అవకాశం ఉంటుందని సస్పెక్ట్ కు మరియు వారి తల్లిదండ్రులకు జిల్లా ఎస్పీ తెలియజేయడం జరిగింది.అదేవిధంగా షాఫీపూర్ తండాలో అక్కడి యువకులతో మాట్లాడుతూ ఎవరు కూడా నెరప్రవృత్తి అలవర్చుకోకూడదని నేరలకు పాల్పడు వారిపై షీట్లు ఓపెన్ చేయబడతాయని హెచ్చరించారు. గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం ద్వారా దొంగతనాలు నివారించవచ్చని, అలాగే మొబైల్ ఫోన్లలో తెలియని ఒఖఐ యాప్‌లు ఓపెన్ చేయకూడదని, సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని సూచించారు. గ్రామాలలో గతంలో జరిగిన నేరాల గురించి కూడా వివరాలు తెలుసుకున్నారు. తదుపరి దేవునిపల్లి పిఎస్ పరిధిలోని డ్రైవర్స్ కాలనీలోని సస్పెక్ట్‌ను, బతుకమ్మ కుంట ప్రాంతంలోని కామారెడ్డి పోలీస్ స్టేషన్ సస్పెక్ట్ లను తనిఖీ చేశారు. జిల్లా వ్యాప్తంగా గతంలో దొంగతనాలకు పాల్పడిన 792 మందిపై షీట్లు ఓపెన్ చేయబడి ఉన్నాయని జిల్లా ఎస్పీ ఈ సందర్భంగా తెలిపారు. ఈ షీటర్లపై నిరంతర నిఘా కొనసాగిస్తూ, నేరాల నియంత్రణకు కఠిన చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు.



దీనిలో బాగముగానే శనివారం యస్ఐ, ఇన్స్పెక్టర్స్, డియస్పి మరియు అడిషనల్‌ఎస్పీ స్తాయి అధికారులు స్వయముగా ఫీల్డ్ లెవెల్ చెకింగ్ ద్వారా పాత నేరస్తులను చెక్ చేయడం జరిగింది. ఇంకా జిల్లా వ్యాప్తంగా తనిఖీలుకొనసాగుతున్నాయి మరియు రేపు కూడా సస్పెక్టను అనుమానితులను తనిఖీ చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ గారు తెలిపారు యువత మంచిగా చదువుకొని, క్రమశిక్షణతో జీవిస్తూ భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని జిల్లా ఎస్పీ గారు తెలిపారు. అలాగే పిల్లలు ఏమిచ్చేస్తున్నారు అని తెలుసుకోవలసిన భాద్యత తల్లి తండ్రులపై ఉన్నదని తెలిపినారు. ఈ సస్పెక్ట్ తనిఖీ కార్యక్రమంలో జిల్లా పోలీసు అధికారులు అందరూ పాల్గొన్నారు.



# ఘనంగా సావిత్రమ్మ పూలే 195వ జయంతి

**నిజామాబాద్ బ్యూరో, జనంసాక్షి జనవరి 3:**
సావిత్రమ్మ పూలే స్ఫూర్తితో బహుజన శ్రామిక మహిళలు ఉద్యమించాలి బహుజన లెఫ్ట్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు దండి వెంకట్ ఆధునిక భారత సామాజిక విప్లవ అక్షర నిర్మాత భారత మొదటి ఉపాధ్యాయురాలు సావిత్రమ్మ పూలే స్ఫూర్తితో బహుజన శ్రామిక మహిళలు ఉద్యమించాలని బహుజన లెఫ్ట్ పార్టీ (బహుజన కమ్యూనిస్టు) బిఎల్ పి రాష్ట్ర అధ్యక్షులు దండి వెంకట్ పిలుపునిచ్చారు. ఈరోజు సావిత్రమ్మ పూలే 195వ జయంతి సందర్భంగా వినాయక్ నగర్ లో గల మహనీయుల పార్క్ లో గల సావిత్రమ్మ పూలే కు నివాళులు అర్పించిన అనంతరం సుభాష్ నగర్ లో గల బహుజన లెఫ్ట్ పార్టీ జిల్లా కార్యాలయంలో జరిగిన సావిత్రమ్మ పూలే జయంతి సభలో దండి వెంకట్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే

1831లోని మహారాష్ట్ర నాయిగాంలో జన్మించిన ఆమె 1848లో పాఠశాలను ప్రారంభించి బాలికల విద్యకు బలమైన పునాది వేసిన మహనీయురాలని కోనియాడరు.బహుజన లెఫ్ట్ మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు సబ్బని లత మాట్లాడుతూ ఆధునిక భారతదేశపు తొలి మహిళా ఉపాధ్యాయురాలుగా తన జీవిత భాగస్వామి ఆధునిక భారత సామాజిక విప్లవ నిర్మాత మహాత్మా జ్యోతి బా పూలేతో కలిసి అనేక పాఠశాలలు స్థాపించారని, కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాటం చేసిందన్నారు.ఈ కార్యక్రమంలో బహుజన లెఫ్ట్ ట్రేడ్ యూనియన్స్ ఃబజ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ సిద్ది రాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల రాజేందర్, బిఎల్ పి జిల్లా ప్రధాన కార్యదర్శి యాటల అనిల్ కుమార్, బిసి కులాల ఫెడరేషన్ జిల్లా నాయకులు జన్నెపల్లి సత్యనారాయణ, వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షులు ర్యాపని నర్సింహులు నాయకులు చంద్రా గౌడ్,శ్రీనివాస్, రాధా, శాంతా బాయి తదితరులు పాల్గొన్నారు.



## సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

**సిరిసిల్ల టౌన్ జనవరి 3 (జనంసాక్షి)**
సిరిసిల్లాలోని కుసుమరామయ్య బాలుర ఉన్నత పాఠశాల, స్థానిక నెహ్రూ నగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జన్మదిన వేడుకలతో పాటు మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మహిళా ఉపాధ్యాయనీలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే నిమ్నవర్గాల బాల, బాలికల విద్యకు చేసిన కృషిని, సంఘ సంస్కరణలను వివరించారు. ఈ కార్యక్రమాల్లో ప్రధానో పాధ్యాయులు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జయంతి



**ఎడపల్లి, జనవరి 3 ( జనంసాక్షి ) :**
ఎడపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో శనివారం చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. మహిళల బతుకుల్లో వెలుగులు నింపి ఆడపిల్లల చదువుల కోసం ఎంతో పోరాటం చేసి ×స్త్రీ× అంటే వంటింటికే పరిమితం కాదు అంటూ అనేక అవమానాలు పడుతూ చీకటి బతుకుల్లో వెలుగులు నింపి భారతదేశ మొట్ట మొదటి మహిళ ఉపాధ్యాయురాలు అయి పాఠశాలలు స్థాపించిన చదువుల తల్లి ×'సావిత్రి భాయి పూలే× జయంతి సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ దత్తాద్రి, ఎడపల్లి సర్పంచ్ కందగట్ల రామచందర్, ఉప సర్పంచ్ మచ్కూరి గంగాధర్, జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవికుమార్, ఎడపల్లి మండల విద్యాశాఖ అధికారి గాలప్ప, గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ గంగా శంకర్, గ్రామ పెద్దలు న్యావనంది గోపాల్, బంజ శంకర్, మల్లెపూల శ్రీనివాస్, రాజు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు



## ఫతేపూర్ సర్పంచును సన్మానించిన సహకార సంఘం కార్యదర్శి

**బోధన్, జనవరి 3 ( జనంసాక్షి ) :**
సాలూర మండలం ఫతేపూర్ గ్రామ సర్పంచ్ నూర్ అహ్మద్ ను శనివారం సాలూరు సహకార సంఘం కార్యదర్శి బస్వంత్ రావ్ పటేల్ ఘనంగా సన్మానించారు. ఈ మేరకు సాలూర మండలంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్న సందర్భంగా ఫతేపూర్ సర్పంచ్ నూర్ అహ్మద్ ను ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో మల్లవరపు సుందర్ రాజు, షేక్ మజర్ పాల్గొన్నారు.

### కొలమద్దిలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు..

**గంభీరావుపేట జనవరి 03 (జనం సాక్షి);**
గంభీరావుపేట మండలంలోని కొలమద్ది గ్రామంలో సావిత్రి బాయ్ పూలే 195జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ముందుగా సర్పంచ్ దిలీప్ ఉపసర్పంచ్ లక్ష్మణ్ వార్డ్ మెంబర్లతో కలిసి వాళ్ళ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు, వారు మాట్లాడుతూ భారతదేశపు తొలి మహిళ ఉపాధ్యాయురాలు సామాజిక విప్లవకారని అక్షర జ్ఞానం లేని రోజుల్లో మహిళా అభివృద్ధి కోసం సావిత్రిబాయి పూలే ఎన్నో సేవలు చేశారని తెలిపారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ తో పాటు ఉపసర్పంచ్ లక్ష్మణ్ వార్డ్ సభ్యులు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు



### మాదిగ మిత్రమండలి ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు..

**సుల్తానాబాద్,జనవరి 02(జనంసాక్షి) :**
సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు మాదిగ మిత్రమండలి రాష్ట్ర ఉపాధ్యక్షులు కోటగిరి పాపయ్య ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాదిగ మిత్ర మండలి పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు అంబేద్కర్ జాతీయ అవార్డు గ్రహీత సంతోష్ పాల్గొని, వారు మాట్లాడుతూ సావిత్రిబాయి పాఠశాలకు వెళ్లే దారిలో ఆమె పడ్డ కష్టాలు వర్ణనాతీతమన్నారు. సనాతన వాదులు అగ్రవర్ణాలు సావిత్రిబాయిని తీవ్రంగా హింసించారని, అయినా కానీ మహిళా ఉపాధ్యాయురాలుగా, సామాజిక సంఘసంస్కర్తగా, ఆమె చేసిన కృషి మరువలేనిది అన్నారు. చదువు అంటే మక్కువతో సమాజంలో స్త్రీలు అభివృద్ధి చెందుతేనే దేశ అభివృద్ధి సాధ్యమని సావిత్రిబాయి చదువు చెప్పడం మొదలుపెట్టిందన్నారు. అనగారిన వర్గాల పిల్లలు చదువుకునేలా పూణేలో బిడే వాడాలో మొట్టమొదటి బాలికల పాఠశాలలను స్థాపించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంగ రాజయ్య ప్రభుదాస్ సతీష్ తిరుపతి శంకరయ్య కనకయ్య రాజయ్య మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు ఆర్థిక క్రమశిక్షణ ఎంతో ముఖ్యం:తహసీల్దార్ దత్తాద్రి

## అభయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పొదుపు

**ఎడపల్లి, జనవరి 3 ( జనంసాక్షి ) :**
విద్యార్థి దశ నుండే విద్యార్థులకు ఆర్థిక క్రమశిక్షణ ఎంతో ముఖ్యమని తద్వారా భవిష్యత్తులో పొదుపుపై పూర్తి అవగాహన కలుగుతుందని ఎడపల్లి మండల తహసీల్దార్ దత్తాద్రి స్పష్టం చేశారు. శనివారం ఎడపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో అభయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిధుల మంజూరులో భాగంగా రోజుకు ఒక్క రూపాయి మనకోసం మన పాఠశాల కోసం అనే నినాదంతో విద్యార్థుల నుండి రోజుకు ఒక్క రూపాయి సహాయం అందించే విధంగా చర్యలు తీసుకుని మూడు నెలల తర్వాత విద్యార్థులు అందించిన సహాయంకు మూడు రెట్లు అభయ ఫౌండేషన్ వ్యవస్థాపకులు అందించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎడపల్లి మండల తహసీల్దార్ దత్తాద్రి మాట్లాడుతూ, పాఠశాల అభివృద్ధి కోసం అభయ ఫౌండేషన్ ఇప్పటికే ఎన్నో పనులు చేపట్టడం జరిగిందని అయితే ఈసారి విద్యార్థులను సైతం భాగస్వాములు చేసి వారికి పొదుపుపై అవగాహన కల్పించడంతోపాటు ఆర్థిక క్రమశిక్షణ నేర్పించే విధంగా వారి వెన్నంటే ఉండడం అభినందనీయమన్నారు. విద్యార్థులకు ఆర్థిక క్రమశిక్షణ ఎంతో ముఖ్యమని తద్వారా మునుముందు ఆర్థిక అంశాలపై మంచి పట్టు సాధిస్తారని ఆయన స్పష్టం చేశారు. అభయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ తమ పూర్తి సహకారాలు అందించడం గర్వకారణమని ఇదే స్ఫూర్తిని మునుముందు సైతం కొనసాగించాలని తహసీల్దార్ దత్తాద్రి కోరారు. ఈ కార్యక్రమంలో ఎడపల్లి సర్పంచ్ కందగట్ల రామచందర్, ఉప సర్పంచ్ మచ్కూరి గంగాధర్, జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవికుమార్, ఎడపల్లి మండల విద్యాశాఖ అధికారి గాలప్ప, గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ గంగా శంకర్, గ్రామ పెద్దలు న్యావనంది గోపాల్, బంజ శంకర్, మల్లెపూల శ్రీనివాస్, రాజు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.







## ఘనంగా తెలంగాణ మోడల్ స్కూల్ సావిత్రి బాయ్ పూలే జయంతి వేడుకలు..

### మహిళా ఉపాధ్యాయులకు అపూర్వ సన్మానం..

**గంభీరావుపేట జనవరి 3 (జనంసాక్షి):**
రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం దమ్మన్నపేట లోగల తెలంగాణ మోడల్ స్కూల్ లో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు భారతదేశపు తొలి మహిళ ఉపాధ్యాయురాలు సామాజిక విప్లవకార్ని సావిత్రిబాయి పూలే ఆశయాలను స్మరించుకుంటూ ఉత్సాహంగా నిర్వహించారు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీలత సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు, ఆమె మాట్లాడుతూ అక్షర జ్ఞానం లేని రోజుల్లో అనేక అవమానాలు అడ్డంకులు ఎదుర్కొని మహిళ అభివృద్ధి కొరకు సావిత్రిబాయి సేవలు అందించారని పేర్కొన్నారు.

**మహిళ ఉపాధ్యాయులకు సన్మానం..**
వేడుకలలో భాగంగా పాఠశాల మహిళ ఉపాధ్యాయులకు శాలువాతో ఘనంగా సత్కరించారు విద్యార్థులకు విద్యార్థులు నేర్పుతూ వారి భవిష్యత్తు తీర్చిదిద్దాలని మహిళ ఉపాధ్యాయుల సేవలను గుర్తిస్తూ సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు శ్రీలత, రేణుక, సుస్మిని, మంజుల, లక్ష్మి, ప్రవీణ, స్రవంతి, సంతోష, రజిత, శివారాణి, అల్మాజ్ అంజుమ్, శ్రీనివాస్ చంద్రశేఖర్ నగేష్ సందీప్, విద్యార్థి విద్యార్థినీలు పాల్గొన్నారు.

## గర్రెపల్లి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ గోల్డి బల్బీర్ కౌర్ కు ఉత్తమ మహిళా ఉపాధ్యాయురాలి అవార్డు అందజేసిన,జిల్లా కలెక్టర్

**సుల్తానాబాద్,జనవరి 02(జనంసాక్షి) :**
చదువుల తల్లి, అంటరానితనం అస్పృశ్యతను రూపుమాపి, అట్టడుగు వర్గాల వారిని చైతన్యం చేసి విద్య నేర్పిన,గొప్ప మహిళ ఉపాధ్యాయురాలు,భారతదేశ మొట్ట మొదటి ఉపాధ్యాయురాలు సావిత్రి భాయి పూలే 195 వ జయంతి,సందర్భంగా పెద్దపల్లి జిల్లా కలెక్టర్ అడిటోరియంలో ఏర్పాటు చేసిన మహిళ ఉపాధ్యాయ దినోత్సవం వేడుకల సందర్బంగా పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష,గర్రెపల్లి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ డా. గోల్డి బాల్బీర్కౌర్కుఉత్తమ మహిళా ఉపాధ్యాయురాలుగా అవార్డు అందచేశారు.ఈ కార్యక్రమంలో డి.ఈ.ఓ శారద, డి.ఐ.ఈ.ఓ కల్పన డిస్ట్రిక్ట్ డెవలప్మెంట్ ఆఫీసర్ రంగారెడ్డి,ఎం.ఈ.ఓ ఆరెపల్లి రాజయ్య పాల్గొన్నారు.

## మంత్రి శ్రీధర్ బాబు చిత్రపటానికి క్షీరాభిషేకం

**మంథని, (జనంసాక్షి) :**



పెద్దపల్లి జిల్లా నాగారం గ్రామపంచాయతి పరిధిలోని శ్రీ కోదండ రామాలయం గుడి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవతో ధూప దీప నైవేద్యంకి మంజూరు అయిన సందర్భంగా శనివారం సర్పంచ్ బెల్లంకొండ శ్రీదేవి-సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో రామాలయం పూజారి దూలం నర్సయ్య , ఉప సర్పంచ్ ఎరుకల లలిత-వెంకటస్వామి, గ్రామ పంచాయతీ పాలక వర్గం,మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బుడిద శంకర్, మాజీ సర్పంచ్ రాం రాజశేఖర్, మాజీ ఉపసర్పంచ్ బెల్లంకొండ భాస్కర్ రెడ్డి, శ్రీ కోదండ రామాలయం కమిటి అధ్యక్షులు చిప్ప రాజబాబు, కమిటి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు...

**ముత్తారం జనవరి 3 (జనంసాక్షి)**
ముత్తారం మండల కేంద్రంలోని ప్రభుత్వ కళాశాలలో సావిత్రిబాయి పూలే 192వ జయంతిని శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ జి ఎల్ ఎన్ రావు ఆధ్వర్యంలో అధ్యాపాకులతో కలసి సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతికి, మహిళలు విద్యను అభ్యసించేలా ఎనలేని కృషిచేసిన గొప్ప మహిళ సావిత్రిబాయి పూలే అని అన్నారు.అనంతరం మహిళా అధ్యాపకురాలు జయ ను ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో జంగపెల్లి రాజేశం,పూర్ణచంధర్,చంద్రమౌళి తోపాటుతదితరులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని మహిళా టీచర్ ను సన్మానించిన కాంగ్రెస్ నేతలు..!

**సుల్తానాబాద్, జనవరి 02(జనంసాక్షి) :**




చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని శనివారం మున్సిపల్ పరిధిలోని ఆరవ వార్డు లో గల ప్రభుత్వ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న మహిళా టీచర్ సునీతను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు కోట శ్రీనివాస్, న్యాతరి దేవేందర్, ఆరేపల్లి శ్యాంసుందర్, న్యాతరి శంకర్ తదితరులు శాలువాతో ఘనంగా సత్కరించి ఉపాధ్యాయుల సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకొని అన్ని వర్గాల విద్యార్థిని విద్యార్థులను ప్రయోజకులను చేయాలని, మహిళ తెలుగు టీచర్ సునీతకు సూచించారు. సావిత్రిబాయి పూలే అట్టడుగు వర్గాలకు విద్యను అందించి, అస్పృశ్యత అంటరానితనాన్ని రూపుమాపి, తన జీవితాన్ని విద్యకే అంకితం చేసిన గొప్ప మహిళ అని వారు పేర్కొన్నారు. సావిత్రిబాయి ఆశయసాధనకు ప్రతి ఒక్క మహిళ నడుం బిగించి, విద్యార్థిని విద్యార్థులను అన్ని రంగాల్లో రాణించే విధంగా కృషి చేయాలని, సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా జాతీయ దినోత్సవంగా జరుపుకోవడం మహిళలకు ఆదర్శమన్నారు.కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు కోట శ్రీనివాస్ న్యాతరి దేవేందర్ అరపల్లి శ్యాంసుందర్ న్యాతరి శంకర్ కోరారు.

## సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా మహిళా ఉపాధ్యాయురాలుల కు సన్మానం

**సుల్తానాబాద్,జనవరి 02(జనంసాక్షి) :**
చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జయంతి దినోత్సవం అయిన,జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని గర్రెపల్లి మండల ప్రజా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పులి అశోక్ కుమార్, మహిళ ఉపాధ్యాయులైన జయప్రద అరుణ రాణి జ్యోతి సమితలను చైర్మన్ గౌతమితో కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్ రావు అంజయ్య విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.





## శ్రీవాణి కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

**సుల్తానాబాద్, జనవరి 02 (జనంసాక్షి) :**
సుల్తానాబాద్ లోని శ్రీవాణి డిగ్రీ పీజీ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో శనివారం సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అధ్యాపకులు,విద్యార్థులు సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ బండారి కమలాకర్,మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జనవరి 3న సావిత్రిబాయి పూలే జయంతి జరుపుకుంటామని తెలుపుతూ, ఆమె భారతదేశపు మొదటి మహిళా ఉపాధ్యాయురాలు, సంఘ సంస్కర్త, మహిళా విద్యకు మార్గదర్శకురాలు, ఆమె గౌరవార్థం తెలంగాణలో మహిళా విద్యా దినోత్సవంగా కూడా జరుపుకుంటారన్నారు.శ్రీవాణి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ బాలసాని శ్రీనివాస్ మాట్లాడుతూ, సావిత్రిబాయి పూలే 195వ జయంతిని, మనం జరుపుకుంటున్నా మని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## అంగన్వాడి కేంద్రంలో శ్రీమంతం అన్నప్రాస కార్యక్రమం



**సుల్తానాబాద్,జనవరి 02(జనంసాక్షి) :**
మండలంలోని కాట్న పల్లి గ్రామ అంగన్వాడి కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు శ్రీమంత కార్యక్రమం తో పాటు అన్నప్రాస కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఓగుల పూజారాజేందర్, ఉప సర్పంచ్ దాసరి రాయమల్లు, వార్డు సభ్యులు, ప్రవీణ్, దాసరి శారద, కొల్లూరి తిరుపతి, ఉమ్మెత్తల అఖిల, దాసరి సంపత్, పొన్నాల రాయమల్లమ్మ, మట్ట శ్రీనివాస్ రెడ్డి, సీ పతి శ్రీనివాస్,పోతర్ల వెంకటలక్ష్మి కొమురయ్య, హెల్త్ సూపర్వైజర్ రోజా, ఏఎన్ఎంలు కవిత, భారతి, ఆశా కార్యకర్తలు విజయ లావణ్య, సమత, అంగన్వాడి టీచర్లు కనక లక్ష్మి స్వప్న ఆయాలు పద్మ మంగా, వి పద్మ గర్భిణీ స్త్రీలు బాలింతలు కిషోర్ బాలికలు పిల్లల తల్లులు పాల్గొన్నారు.

## మా ఓట్లు!!! మా వార్డు లోనే ఉంచండి సారూ!!!

- ○ మూడో వార్డు ఓటర్ల ఆవేదన!
- ○ మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ కు వినతిపత్రం

**సుల్తానాబాద్, జనవరి 02 (జనంసాక్షి) :**



మున్సిపల్ పరిధిలోని మూడో వార్డుకు చెందిన మా యొక్క ఓట్లు మూడో వార్డులోనే ఉండేవిధంగా చర్యలు చేపట్టాలని, మూడవ వార్డు ఓటర్లు శనివారం మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గత 30 సంవత్సరాల నుండి మూడో వార్డులో నివాసం ఉంటూ, పలు ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకున్నామని వినతి పత్రంలో సమర్పించారు. ఇప్పటికైనా మా యొక్క ఓట్లు మూడవ వార్డుకు మార్చాలని కమిషనర్ తిప్పరాజు రమేష్ కు మొరపెట్టుకున్నారు.

# గోదావరిఖని బస్ మేనేజర్‌ను వెంటనే సస్పెండ్ చేయాలి

## ప్రభుత్వ ఆశయాలకు తూట్లు పొడుస్తున్న డిపో మేనేజర్..

## ప్రతి పల్లెకు ఆర్టీసీ బస్సులు నడిపించాలి : సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా

**రామగుండం, జనంసాక్షి :**
రామగుండం మండలం అంతర్గాం, పాలకుర్తి మండలంలోని వివిధ గ్రామాలకు మరియు ఎక్లాస్ పూర్ గ్రామానికి ఆర్.టి.సి. బస్ సౌకర్యం గతంలో 3-4 సార్లు ట్రిప్పులు రావడం, వెళ్ళడం జరిగేది. కానీ ప్రస్తుతం గత 2 సం॥రాల నుండి ఆర్.టి.సి. బస్ ఎక్లాస్ పూర్ రావడం లేదు. దానీ వలన నిత్యవసర పనులు చేసుకొనే వారు అనగా పనులకు వెళ్ళేవారు, విద్యార్థులు, హాస్పిటల్కు వెళ్ళువారు, మార్కెట్, బ్యాంక్ తదితర అవసరాల కొరకు వెళ్ళేవారు చాలా ఇబ్బందులు పడుచున్నారు. వీరు తప్పని పరిస్థితులలో ఆటోలలో వెళ్ళడం వలన వారు ఆర్థికంగా నష్టపోవుచున్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత బస్ సౌకర్యం పొందాలనుకుంటే గ్రామ ప్రజలు ప్రక్క



గ్రామమైన ఇస్సంపేటకు కాలినడకన వెళుచున్నారు. కాలినడకన వెళ్ళడం వలన మహిళలు, విద్యార్థులు, వృద్ధులు ఇబ్బందులు పడుచున్నారు. గోదావరిఖనికి వారి అవసరాల కొరకు వచ్చి, రాత్రి సమయాలలో సరైన బస్ లేకపోవడం వలన వారు ఇక్కడే నిలిచిపోయే పరిస్థితి ఉన్నది. ఇట్టి విషయమే అనేకసార్లు గోదావరిఖని డిపో మేనేజర్ గారికి వినతి పత్రం ఇచ్చినప్పటికీ కూడా తగు రీతిలో స్పందించకుండా చర్యలు తీసుకోకుండా తన ఇష్టం వచ్చిన రీతిలో డిపో మేనేజర్ వ్యవహరిస్తున్నారు. ఇదే పద్ధతి కొనసాగితే గ్రామ ప్రజల సహకారంతో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం. ప్రభుత్వ ఆశయాలకు భిన్నంగా వ్యవహరిస్తున్న గోదావరిఖని ఆర్టీసీ డిపో మేనేజర్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాము. మహిళలు, విద్యార్థులు, వృద్ధుల యొక్క అవసరాలను దృష్టిలో పెట్టుకొని మా గ్రామానికి ప్రతి రోజు 3 సార్లు బస్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తున్నాం.

# పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం

**మంథని, (జనంసాక్షి) :**
కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయానికి ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రత్యేక చొరవ తీసుకొని టీటీడీ నిధులు రూ.35.19 కొట్లు సత్రం, అదనపు గదులు, దీక్షా విరమణ మండపాల



నిర్మాణాలకు మంజూరు చేయించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల హనుమాన్ సేవా సమితి ఆధ్వర్యంలో శనివారం స్థానిక బస్టాండ్ అంబేద్కర్ విగ్రహ ఆవరణలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ సేవా సమితి గౌరవ అధ్యక్షులు చిర్రసత్యం, హనుమాన్ సేవా సమితి అధ్యక్షులు సుద్దాల కృష్ణమూర్తి, ఉపాధ్యక్షులు దేవునూరి చంద్రమౌళి, సంఘం శ్రీనివాస్, శివసేన సమితి గౌరవ అధ్యక్షులు పిన్ని రెడ్డి కిషన్ రెడ్డి, అధ్యక్షులు గన్నవరపు రవి, మాజీ ఎంపిటిసి పిల్లి శేఖర్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నల్లవెల్లి శంకర్, ఆటో యూనియన్ అధ్యక్షులు మట్ట నరసయ్య, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు తాటి పెల్లి శ్రీనివాస్, అణవేన లక్ష్మీరాజం, జంగపల్లి అజయ్, కాస రవి, సూర భాస్కర్, పొన్నం రమేష్, బిల్లా వెంకటేష్, కొమ్ము కొమురయ్య, సవాయి శంకర్, రాచకొండ సమ్మయ్య, చిప్పకూర్తి కనకయ్య, గుల్లం సతీష్, ఆరెల్లి రాజు, గర్రెపల్లి వెంకన్న, సత్యం, తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో..

# మహిళలకు స్వయం ఉపాధి కోర్సులు



మంథని, (జనంసాక్షి) :
వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మహిళలకు స్వయం ఉపాధి కోర్సులు ప్రారంభం అవుతున్నాయని.. వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ పెద్దపల్లి జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు భూపెల్లి జ్యోతి తెలిపారు. ఈ కోర్సులో టైలరింగ్, ఫ్యాషన్ డిజైనింగ్, మగ్గం వర్క్, బ్యూటిషన్ కోర్సులను 45 రోజుల పాటు నిర్వహించడం జరుగుతుందని, ఈ కోర్సుల్లో 10వేలనుండి మొదలుకొని 30 వేల విలువ గల కోర్సులను కేవలం 2500/-లకు కోర్సులను అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కోర్సుల అనంతరం కోర్స్ కు సంబంధించిన సర్టిఫికెట్ ఇవ్వడం జరుగుతుందని, ఆసక్తి గల మహిళలు దరఖాస్తులు చేసుకోగలరని మరిన్ని వివరాలకు 9908038827 సంప్రదించగలరు అని ఆమె తెలిపారు. శిక్షకులు నుండి దరఖాస్తులకు ఆహ్వానం వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహిళాల స్వయ ఉపాధి కోర్సులో భాగంగా టైలరింగ్, బ్యూటీషియన్, మగ్గం, ఫ్యాషన్ డిజైనింగ్, కోర్సులో శిక్షణ ఇవ్వడానికి శిక్షకుల దగ్గర నుండి దరఖాస్తులు కోరడం జరుగుతుంది. శిక్షలకు గౌరవ వేతనం అందించడం జరుగుతుందని, ఆసక్తి గలశిక్షకులు 8977748838, 9908038827లోసంప్రదించగలరనిజ్యోతి తెలిపారు.

# జిల్లా పంచాయతీ అధికారిని కలిసిన చందన పూర్ సర్పంచ్

**మంథని, (జనంసాక్షి) :**
పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం చందన పూర్ గ్రామ సర్పంచ్ కొండ మంజుల శ్రీనివాస్ శనివారం పెద్దపల్లి జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్యను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేసి శాలువాతో సన్మానించారు. చందన పూర్ గ్రామ అభివృద్ధికి సహాయ సహకారాలు అందించాలని డిపిఓ ను సర్పంచ్ సందర్భంగా కోరారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ రామగిరి మండల కన్వీనర్ మహేష్ రావు ఉన్నారు.



# పాలకవర్గ సభ్యులు సమన్వయంతో గ్రామంను అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లాలి

## ఎంపీడీవో బి. చిరంజీవి..

**రాయికల్ జనవరి 3 (జనంసాక్షి):**
రాయికల్ మండలం అల్లిపూర్ గ్రామపంచాయతీ నూతన వార్డ్ మెంబర్లు శుక్రవారం రోజున మర్యాదపూర్వకంగా స్థానిక మండల కేంద్రంలోని మండల ఎంపీడీవో బి. చిరంజీవి,ను కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ పాలకవర్గ సభ్యులు సమన్వయంతో గ్రామమును అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లాలని మరియు అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందేలా పాలకవర్గ సభ్యులు కృషి చేయాలని మరియు తాగునీరు ఆరోగ్యంతో పాటు మౌలిక వసతుల కల్పనకు పాటుపడి గ్రామను సుందరంగా తీర్చి దిద్దాలని.. గ్రామంలోని సమస్యలను గురించి ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని వార్డ్ మెంబర్లకు ఎంపీడీవో చిరంజీవి సూచించారు. గ్రామ అభివృద్ధికి తమ వంతు సహకారం ఎల్లవేళలా ఉంటుందని భరోసానిచ్చారు. నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులకు శుభాకాంక్షలు తెలుపుతూ అభినందించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్లు ప్రశాంత్, సాయి, పరుశురాం, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.





# మాల సంఘం నిర్వహణలో సావిత్రిబాయి పూలే జన్మదిన వేడుకలు..

**గోదావరిఖని, జనంసాక్షి :**
మాల సంఘం రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ గోదావరిఖని ఆధ్వర్యంలో చదువుల తల్లి తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే 195 వ జయంతి కార్యక్రమము చౌరస్తా మాల సంఘం కార్యాలయంలో జరిపారు, ఈ కార్యక్రమము మర్రి ఐలయ్య జనరల్ సెక్రెటరీ మాల సంఘం ఆధ్వర్యంలో ఈ జయంతి ఉత్సవనీ జరిగింది, కార్యక్రమంలో మాల సంఘం నాయకులు మాదాసి రామ్మూర్తి, కడమండ శ్రీహరి మాల సంఘం అధికార ప్రతినిధి, ఎరుకల లక్ష్మణరావు, మీరు ఇరువురు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే భారతదేశంలో తొలి మహిళా ఉపాధ్యాయురాలుగా గుర్తింపు పొందారు, కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాటము చేశారని అనగారిన వర్గాల కు సమాన హక్కులు కల్పించాలని ఉద్యమించారు ఈ కార్యక్రమంలో మాల సంఘం సీనియర్ నాయకులు పిట్టల వెంకటి, నూకల మొండి, దాసరి రామస్వామి, పెద్దపల్లి జిల్లా జన విజ్ఞాన పరిషత్ అధ్యక్షులు ఎరుకల లక్ష్మణరావు, అందువలన లింగయ్య, బొమ్మక రాజలింగు, నంది నాగేశ్వరరావు, రామరాజు, దాసరి వెంకటేశ్వర్లు, వీరితోపాటు మాల సంఘం నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

**ముస్తాబాద్ జనవరి 4 (జనంసాక్షి)**
ముస్తాబాద్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల సమర్పించి ఆమె యొక్క గొప్పతనాన్ని విద్యార్థిని విద్యార్థులకు మండల విద్యాధికారి నిమ్మ రాజిరెడ్డి వివరించడం జరిగింది. తదుపరి మహిళా ఉపాధ్యాయినీలకు శాలువాలతో సత్కారం చేయడం జరిగింది. విద్యార్థినీ విద్యార్థులకు వ్యాసరచన మరియు ఏకపాత్రాభినయం మొదలగు అంశాలపై కాంపిటీషన్ నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు,పద్మ ,జ్యోతిరాణి, శంకరయ్య, రాజిరెడ్డి, లక్ష్మణ్, బాల్ లింగం, కిషన్ గోవర్ధన్ వ్యాయమ ఉపాధ్యాయులు రాజశేఖర్ , విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది.



# గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలి

## మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి అంజయ్య

**చందుర్తి(జనంసాక్షి):** నూతనంగా గెలిచినా సర్పంచులు, వార్డు మెంబర్లు తమ గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని జాతీయ మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి అంజయ్య అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఇటీవల ఎన్నికల్లో గెలుపొందిన మాల సామజిక వర్గ సర్పంచ్, వార్డు మెంబర్లకు సన్మాన కార్యక్రమం మండల మాల మహానాడు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఎన్నికల్లో గెలిచిన అందరిని అభినందించారు. గెలిచిన అభ్యర్థులు గ్రామాల అభివృద్ధికి పాటు పడాలని, షెడ్యూల్ కుల ప్రాంత అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించాలని అలాగే మాలలు రాజ్యాధికారమే లక్ష్యంగా పని చేస్తూ అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నీరటి శ్రీనివాస్, నియోజకవర్గ ఇంచార్జి బత్తుల కమలాకర్, మండల అధ్యక్షులు ఆసినిపర్తి ఏసుకుమార్, మానకొండూర్ నియోజకవర్గ ఇంచార్జి లింగం,సర్పంచులు మల్యాల సర్పంచ్ మాంధాల శారద, ఎన్గల్ సర్పంచ్ ఆసినిపర్తి శోభారాణి, చందుర్తి ఉపసర్పంచ్ బత్తుల క్రాంతి,వివిధ గ్రామాల వార్డు మెంబర్లు,నాయకులు గంధం ప్రదీప్, బండి శ్రవణ్,బత్తుల శ్రీనివాస్,పంబ ప్రభాకర్, నీరటి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి

**ఎల్లారెడ్డిపేట, జనవరి 03, (జనంసాక్షి) :** ఎల్లారెడ్డిపేట మండలంలోని దుమాల, బండలింగంపల్లి గ్రామాలల్లో శనివారం ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతిని నిర్వహించారు. దుమాల గ్రామంలో మండల విద్యాధికారి కృష్ణహరి పాల్గొని మాట్లాడుతూ మహిళలకు విద్యను అందించడానికి ముందుకు వచ్చి పాఠశాలను స్థాపించి భారతదేశంలోనే మొట్టమొదటి మహిళ ఉపాధ్యాయురాలిగా చదువుల తల్లి అని పేరుపొందిన సావిత్రిబాయి పూలే ఆశయాలను మహిళలందరు, విద్యార్థినీలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమం అనంతరం దుమాల గ్రామా పంచాయతీ పాలకవర్గాన్ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రామచంద్రం, ఉపాధ్యాయులు, బండలింగంపల్లి గ్రామంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా పరిషత్ పాఠశాల ఇంచార్జీ ప్రధానోపాధ్యాయులు మునిగే ప్రవీణ్ కుమార్, బహుజన టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు, జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి మార్వాడి గంగరాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## ఘనంగా సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలు

**◆సంఘ సంస్కర్త, చదువుల తల్లి కీర్తిని కొనియాడిన బీసీ సంఘం మండల అధ్యక్షులు బొంగోని అభిలాష్**

**◆ముఖ్య అతిథిలుగా పాల్గొన్న సర్పంచ్ గోదారి రాజేంద్ర ప్రసాద్, ఉపసర్పంచ్ ఆకుబత్తిని విజయ్ కుమార్**

**శంకరపట్నం జనవరి 3 (జనంసాక్షి):** దేశంలో మొదటి మహిళా ఉపాధ్యాయురాలు, దేశంలో పాఠశాలలు నిర్మించి విద్యను అందించిన చదువుల తల్లి, సంఘ సంస్కర్త అయిన సావిత్రి బాయ్ పూలే 195వ జయంతి వేడుకలు శంకరపట్నం మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ 180ఏండ్ల క్రితం విద్యవిప్లవ క్రాంతి "సావిత్రిబాయి పూలే" వేసిన విద్య పునాదులే నేటి స్త్రీ స్వేచ్ఛకి ప్రధాన కారణం..!కులమతాల పేరుతో తరతరాలుగా అణచివేతకు గురైన నిమ్నజాతి ప్రజలకు ఆత్మస్థైర్యం కల్పించి వారి హక్కుల కోసం పోరాడిన మహనీయుడు మహాత్మ జ్యోతిరావు పూలే అర్ధాంగి సావిత్రిబాయి పూలే.మహిళల సాధికారతకు నిలువెత్తు రూపం సావిత్రిబాయి పూలే అని, భారతదేశంలో మహిళా విద్యకు పెద్దపీట వేస్తూ అట్టడుగు వర్గాలకు చెందిన స్త్రీలు చదువుకునేందుకు ఆమె పాఠశాలలు ప్రారంభించి తన భర్తతో కలిసి సత్యశోధక సమాజాన్ని స్థాపించి బాల్య వివాహాలు మూఢనమ్మకాలను నిర్మూలన రూపుమాపటం, వితంతు పునర్వివాహం కోసం శ్రమించారని పెర్కొన్నారు. ఆమహనీయురాలి జయంతి సందర్భంగా స్మరించుకుంటూ ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ గజ్జెల్లీ హనుమంతు, ముత్తారం ఉపసర్పంచ్ గట్టు శ్రావణ్, వార్డ్ మెంబెర్ పంజాల సంపత్, నాయకులు గోడిశాల తిరుపతి, బీసీ సంఘం నాయకులు బొంగోనిశ్రావణ్, కొత్తపల్లి అశోక్, గడ్డం శ్రీకాంత్, ఎండి షారుఖ్ తదితరులు పాల్గొన్నారు.



## వీణవంక వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ల నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారాలు

**నూతనంగా గెలుపొందిన సర్పంచ్ కు సన్మానం**

**వీణవంక జనవరి 3 (జనంసాక్షి)** వీణవంక మండల కేంద్రంలోని శివాలయంలో శనివారం మండల వాసవిక్లబ్ ఇంటర్నేషనల్,వాసవిక్లబ్ వీణవంక,వాసవి క్వీన్స్,వనిత క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారాలు, ఇటీవల నూతనంగా గెలుపొందిన గంగారం సర్పంచ్ కు తనుకు సంధ్యా సందీప్ లకు సన్మాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.వీణవంక మండల వాసవి,వనిత క్లబ్ల అధ్యక్షులుగా అల్లెంకి రమేష్,రామిడి విజయలక్ష్మి, ప్రధాన కార్యదర్శులుగా అల్లెంకి సాంబమూర్తి,రామిడి మాధవి, కోశాధికారులుగా చందా రవీందర్, మంచాల ఉమాదేవిలు ఏకగ్రీవంగా ఎన్నిక కాగా ప్రమాణ స్వీకారం చేశారు.కరీంనగర్ వైశ్య సంఘం నుండి, వీణవంక వైశ్య సంఘం వైశ్యుల నుండి మండలంలోని గంగారం గ్రామ సర్పంచ్ ఎన్నికైన తనుకు సంధ్య - సందీప్ లను శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కన్నా కృష్ణ,వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అడ్మినిస్ట్రేటివ్ వైస్ ప్రెసిడెంట్ సిరిపురం రాజేశ్, జిల్లా గవర్నర్ పుల్లూరి బాలమోహన్,జిల్లా ప్రధానకార్యదర్శి అల్లెంకి ప్రదీప్,మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు, వాసవిక్లబ్ రీజియన్ చైర్పర్సన్ రామిడి శ్రీనివాస్,జిల్లా క్యాబినెట్ సెక్రటరీలు ఆకినపెల్లి శ్రీనివాస్,గందె ప్రవీణ్ కుమార్,అయిత సుధాకర్,స్థానిక వైశ్యులు,మహిళలు ఆయా జిల్లా వైశ్య సంఘం అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయురాలు గా చైతన్య..



**ముత్తారం జనవరి 03 (జనంసాక్షి ):** దేశంలో తొలి ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే జయంతిని పురస్కరించుకొని ముత్తారం మండలం ధర్యాపూర్ మోడల్ స్కూల్ చెందిన చైతన్య అనే మహిళా ఉద్యోగురాలుకి ఉత్తమ మహిళా పురస్కారన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ కోయా శ్రీ హర్ష శనివారం అందచేశారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. సావిత్రిబాయి పూలే భారతీయ సంఘ సంస్కర్త అని ఉపాధ్యాయిని, రచయిత్రి ఆమె నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన జ్యోతీరావ్ పూలే భార్య అని,కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమస్వరూపిణి అని ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన ఆమె, తన భర్తతో కలసి 1848 జనవరి 1న పూణేలో మొట్టమొదటగా బాలికల పాఠశాలను ప్రారంభించి కుల వ్యవస్థకు, పితృస్వామ్యానికి వ్యతిరేకంగా,శూద్రుల, అస్పృశ్యుల,మహిళల సకల హక్కుల కోసం పోరాటం చేసిన వ్యక్తి అని అన్నారు.ఈ కార్యక్రమం లో జిల్లా విద్యాధికారి, మండల విద్యాధికారి తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో రెండు బైక్ లు ఢీ

**ఒకరికి తీవ్ర గాయాలు**



**వీణవంక జనవరి 3 (జనంసాక్షి)** వీణవంక రోడ్డు ప్రమాదంలో రెండు బైకులు ఢీకొని ఒకరికి తీవ్ర గాయాలైన సంఘటన వీణవంక మండలంలోని రెడ్డిపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. సంఘటన స్థలంలో స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఐరేని సుధాకర్ అనే వ్యక్తి తన ద్విచక్ర వాహనంపై వీణవంక కు వెళ్లి తిరిగి రెడ్డిపల్లికి,పోతున్న సమయంలోఎదురుగా వస్తున్న మోతుకులగూడెం గ్రామానికి చెందిన వ్యక్తి తన ద్విచక్ర వాహనంపై జమ్మికుంట కి వెళ్తున్న క్రమంలో రెండు బైకులు ఎదురెదురుగా ఢీకొనగా సుధాకర్ కి తీవ్ర గాయాలయ్యాయనీ, స్థానికులు 108కి సమాచారం ఇవ్వగా జమ్మికుంట లోని ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## కంఫర్ట్ పాఠశాలలో న్యూ ఇయర్ క్యాలెండర్ ఆవిష్కరణ



**మంథని, (జనంసాక్షి) : పెద్దపల్లి జిల్లా** కమాన్ పూర్ మండల కేంద్రంలోని కంఫర్ట్ గ్రామర్ పాఠశాలలో న్యూఇయర్ క్యాలెండర్ ను శనివారం పాఠశాల ప్రధానో పాధ్యాయులు అర్ణకొండ వినయకుమార్, సౌమ్య ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ వినయకుమార్ మాట్లాడుతూ.. ఈ నూతన సంవత్సరంలో అందరు సుఖ సంతోషాలతో ఉండాలని, నూతన సంవత్సరంలో ఉత్తమ ఫలితాలు సాధించాలని ప్రతి పనిలో విజయం సాధించాలని సందేశాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సెస్ డైరెక్టర్ గంగారాం క్యాలెండర్ ను ఆవిష్కరించిన చల్మెడ



**రుద్రంగి జనవరి 3 (జనంసాక్షి)** రుద్రంగి సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం పేరున నూతన సంవత్సరం సందర్భంగా రూపొందించిన 2026 క్యాలెండర్ ను శనివారం బిఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జ్ చెల్మెడ లక్ష్మీనరసింహారావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి లక్ష్మీ నరసింహారావు మాట్లాడుతూ... నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ నాయకులకు శ్రేణులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అలాగే రుద్రంగి సెస్ డైరెక్టర్ ఆకుల గంగారం రూపొందించిన క్యాలెండర్ ను ఆవిష్కరించినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో రుద్రంగి మండల సెస్ డైరెక్టర్ ఆకుల గంగారం, మాజీ ఎంపీపీ గంగం స్వరూప, గ్రామ వార్డు సభ్యులు ఉప్పులూటి గణేష్, నాయకులు గంగం మహేష్, చెప్పాలా గణేష్, దుబ్బ రవి, ఆకుల గంగాధర్, అల్లూరి గంగారెడ్డి, సింగారపు గంగ రాజం, లావుడియా మోహన్, దయ్యాల నారాయణ, తలారి నరసయ్య, ఏనుగుల రాజు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలి

◆ పెద్దపల్లి జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల

◆ మహిళా సంఘాల సభ్యులకు ప్రభుత్వ పథకాలు నివేద చట్టాల పై నిర్వహించిన అవగాహన కార్యక్రమం జిల్లా జడ్జి

**పెద్దపల్లి,జనవరి 03(జనంసాక్షి) :** మహిళలు చట్టాల పట్ల కొంత అవగాహన కలిగి ఉండాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల అన్నారు. శనివారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ జైలు లీగల్ సర్వీస్ అథారిటీ సంయుక్తంగా మహిళా సంఘాల సభ్యులకు నిర్వహించిన ప్రభుత్వ శాఖల ద్వారా ప్రభుత్వ అర్జెంటు స్కీములు, చట్టాల పట్ల అవగాహన కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రెటరీ వంగార భవాని




తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల మాట్లాడుతూ మహిళలు చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలని, మన చుట్టుపక్కల జరిగే హింస, చట్ట విరోధ కార్యక్రమాలను అడ్డుకోవడానికి మన వంతు ప్రయత్నం చేయాలని ఆమె తెలిపారు. ప్రభుత్వం వివిధ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుంటూ మహిళలు ఆర్థికంగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి వేణు గోపాల్ రావు, జిల్లా బీసీ సంఘం చైర్మన్ అధికారి రంగారెడ్డి జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారి రవీందర్ గ్రామీణ అభివృద్ధి శాఖ ఏర్పడి సత్యనారాయణ డిపిఎంలు వెంకటరమణ కే రవి , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థుల అభ్యున్నతికి చిత్తశుద్ధితో పని చేయాలి

◆ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

◆ అంగన్వాడి, మహిళ ఉపాధ్యాయురాల్లా కి సన్మానం

◆ ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

**పెద్దపల్లి,జనవరి 03(జనంసాక్షి) :** ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థుల అభ్యున్నతికి చిత్తశుద్ధితో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా నిర్వహించిన వేడుకల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష కార్యక్రమాన్ని సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి , జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా మహిళా ఉపాధ్యాయుల దినోత్సవంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని, బాలికల విద్య కోసం సావిత్రిబాయి పూలే చాలా కృషి చేశారని, దేశంలోనే మొట్టమొదటిసారిగా మహిళల విద్య కోసం ప్రత్యేకంగా పాఠశాలలు ప్రారంభించారని తెలిపారు. సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో మనం ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే విద్యార్థుల అభ్యున్నతి కోసం కృషి చేయాలని, విద్యార్థులలో విద్యా ప్రమాణాలు పెంచే దిశగా ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని కలెక్టర్ సూచించారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలలోని మహిళ ఉపాధ్యాయులను, అంగన్వాడి ఉపాధ్యాయులను జిల్లా కలెక్టర్ సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి శారద, జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్ జిల్లా సమగ్ర శిక్ష సమన్వయకర్త మల్లేశం , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# వృత్తి శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోండి

**సేవ సమితి అధ్యక్షురాలు వనజావెంకటయ్య**

యైటింక్లయిన్ కాలనీ జనవరి 03 (జనంసాక్షి): మహిళలు వృత్తి శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని ఏరియా సేవా సమితి అధ్యక్షురాలు బండి వనజావెంకటయ్య సూచించారు. శనివారం సంతోష్ నగర్ సేవా సమితి వృత్తి శిక్షణ కేంద్రంలో బ్యూటీషియన్, మగ్గం వర్క్ శిక్షణా తరగతులను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి మాట్లాడారు. సింగరేణి సంస్థ సింగరేణి సేవా సమితి ద్వారా ఉద్యోగుల కుటుంబ సభ్యులకే కాకుండా, పరిసర ప్రాంతాల నిరుద్యోగ యువతి, యువకులకు, మహిళలలకు పలు వృత్తి శిక్షణ తరగతులను నిర్వహిస్తుందన్నారు. గతంలో శిక్షణ పొందిన చాల మంది మహిళలు ప్రస్తుతం ఉపాధి పొందుతు ఆర్థికంగా బలోపేతం అవుతున్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో లీలావతిరాముడు, డివైపిఎం నలివెల్లి వేణుగోపాల్, కోఆర్డినేటర్ నరేందర్ రెడ్డి, సేవా సమితి అనూష, బ్యూటీషియన్ శిక్షకురాలు కళావతి, మగ్గం శిక్షకురాలు మంద మంజుల, మహిళలలు పాల్గొన్నారు.



# రోడ్డు భద్రత మాస ఉత్సవాల్లో భాగంగా వాహనాలు తనిఖీ

**- రవాణా శాఖ అధికారి రంగారావు**

**పెద్దపల్లి,జనవరి 03(జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కేంద్రంలో శనివారం జిల్లా రవాణా శాఖ అధికారి పి రంగారావు ఆధ్వర్యంలో రోడ్డు రవాణా శాఖ వారోత్సవాల్లో భాగంగా వాహనాలు తనిఖీ నిర్వహించారు ఈ సందర్భంగా హెల్మెట్ ధరించిన వాహనదారులకి గులాబీ పువ్వు అందజేసి అభినందనలు తెలిపారు. హెల్మెట్ ధరించని పలువురు వాహనదారులకు కౌన్సిలింగ్ నిర్వహించారు అవగాహన కల్పించారు. అనంతరం జిల్లా రవాణా శాఖ అధికారి రంగారావు మాట్లాడుతూ రోడ్డు భద్రత మాస ఉత్సవాల సందర్భంగా ఈరోజు వాహనాలు తనకి నిర్వహించామని సంవత్సరంలో రోడ్డు ప్రమాదాలతో 1,80,000 మంది రోడ్డు ప్రమాదంలో మృతి చెందుతున్నారని 3,60,000 పైన రోడ్డు ప్రమాదంలో వికలాంగులు అవుతున్నారని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదానికి గురైన ఆ కుటుంబాలు విచిన్నమవితున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం వి ఐ లు, సిబ్బంది పాల్గొన్నారు.



## గొర్రిల్ల డ్రెస్ వేసుకొని కోతులను గ్రామం నుండి తరలింపు

**ఎల్లారెడ్డిపేట, జనవరి 03, (జనంసాక్షి)** : ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల బాకుర్‌పల్లి గ్రామంలో కోతులు ప్రజలను చాల ఇబ్బందులకు గురిచేస్తుండగా గ్రామ సర్పంచ్ బొడ్డు జయశ్రీ భాగ్యరాజ్ గ్రామానికి చెందిన ఓ వ్యక్తితో శనివారం గొరిల్ల డ్రెస్ వేయించి గ్రామం నుండి కోతులను తరలించారు. గ్రామంలో కోతుల సమస్య అధికం అవ్వడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటుండగా సర్పంచ్‌తో పాటు పంచాయతీ పాలకవర్గం కోతుల సమస్యలు లేకుండా చూడడానికి ఈ విన్నుత ప్రయత్నం చేశారు. ఒక వ్యక్తికి సర్పంచ్ దాదాపు 3వేల ఖరీదు కలిగిన గొరిల్ల డ్రెస్సు వేయించి గ్రామం చుట్టూ తింపి కోతులను వెళ్లగొట్టినారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జయశ్రీ భాగ్యరాజ్, పాలకవర్గం, గ్రామస్తులు పాల్గొన్నారు.

## తహశీల్దార్‌కు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపిన డీలర్లు

**ఎల్లారెడ్డిపేట, జనవరి 03, (జనంసాక్షి) :** ఎల్లారెడ్డిపేట మండల తహశీల్దార్ సుజాతకు శనివారం మండల రేషన్ డీలర్లు నూతన



సంవత్సర శుభాకాంక్షలను తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు అందే చంద్రయ్య, ఉపాధ్యక్షుడు మహమ్మద్ బాబా, ప్రధాన కార్యదర్శి ముక్క శంకర్, కోశాధికారి జవాజీ రాజు, మండల కార్యవర్గ సభ్యులు దుర్గయ్య, శ్రీనివాస్, కిషన్, రాములు, జేరిన, వైష్ణవిలు పాల్గొన్నారు.

# వెంకట్రావుపల్లిలో సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి

**యైటింక్లయిన్ కాలనీ జనవరి 03 (జనంసాక్షి):** రామగుండం కార్పొరేషన్ పరిధిలో ఇటీవల నూతనంగా ఏర్పడిన 15వ డివిజన్ కేకే నగర్ వెంకట్రావుపల్లిలో సమస్యలు పరిష్కరించాలని రామగుండం శాసన సభ్యులు రాజ్‌ఠాకూర్ మక్కాన్ సింగ్‌కు మాజీ ఎంపీటీసీ బత్తిని శ్రీనివాస్ గౌడ్ వినతి అందజేశారు. శనివారం హైదరాబాదులోని ఎమ్మెల్యే నివాసంలో ఆయనను కలిసి పలు సమస్యలను విన్నవించారు. ముఖ్యంగా జి.ఓ.నెం. 76 ద్వారా పట్టాలకు దరఖాస్తు చేసుకున్న 250 కుటుంబాలకు పట్టాలు ఇప్పించాలని, కుమారస్వామి నగర్ మిషిన్ భగీరథ వాటర్ ట్యాంక్ నిర్మాణం పూర్తయి నీటి కనెక్షన్ లేక వృధాగా ఉందని, దానికి నీటి కనెక్షన్ ఇప్పించి ఇంటింటికి నల్లా కనెక్షన్ ఇచ్చి నీరు సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే కేకేనగర్, కుమారస్వామినగర్, షాపింగ్ కాంప్లెక్స్‌లో మొత్తము 3 హైమాస్ సెంట్రల్ లైటింగ్ టవర్లను ఏర్పాటు చేయాలని,



డివిజన్‌లోని కేకే నగర్, కుమార స్వామి నగర్‌లలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలని, అలాగే మిగిలి వున్న సీసీ రోడ్లు నిర్మాణానికి నిధులు మంజూరు చేయించాలని కోరారు. డివిజన్ లో ప్రధాన సమస్యగా వున్నటు వంటి ఓసీపీ-3 ప్రాజెక్టు వల్ల గ్రామానికి దుమ్ము, ధూళితోపాటు ప్రభుత్వ పాఠశాల పక్కనే ఏర్పాటు చేసినటువంటి భారీ వర్కుషాప్‌ల వల్ల శబ్ధ కాలుష్యంతోపాటు పిల్లల చదువుతోపాటు ఆరోగ్యాలపై ప్రభావం పడుతుందని, ఈ సమస్య పరిష్కారానికి చొరవ తీసుకుని సింగరేణి యాజమాన్యంతో మాట్లాడి ప్రజలకు, విద్యార్థులకు మేలు జరిగే విధంగా చూడాలని విన్నవించడం జరిగిందన్నారు. పలు సమస్యలన్నింటి పరిశీలించి సానుకూలంగా స్పందించినట్లు ఆయన తెలిపారు.

# కాంతి హైస్కూల్లో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



ఆర్మూర్, జనవరి 3 ( జనం సాక్షి): సమాజంలో మహిళ విద్య పట్ల వ్యతిరేకత ఉన్న కాలంలో తొలి భారతీయ మహిళ ఉపాధ్యాయురాలుగా ఎదిగిన గొప్ప మహిళ సావిత్రిబాయి పూలే అని ప్రిన్సిపాల్ కాంతి గంగారెడ్డి అన్నారు.జయంతి సందర్భంగా కాంతి హైస్కూల్లో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సావిత్రిబాయి గొప్ప సంఘసంస్కర్త హరిజన విద్యకు కృషి చేసిన జ్యోతిరావు పూలే యొక్క సతీమణి, భర్తనే ఆదర్శంగా తీసుకొని మహిళలకు పురుషులతో సమానంగా విద్యా అవకాశాలు కల్పించడానికి కృషి చేశారన్నారు.జయంతి రోజున జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటామని విద్యార్థిని, విద్యార్థులకు తెలియజేశారు. అదేవిధంగా పదవ తరగతి విద్యార్థులకు రాబోయే పబ్లిక్ పరీక్షల్లో ఇంగ్లీష్ సబ్జెక్టులో 95 మార్కులు ఆపైన రావడానికి లింబాద్రి గౌడ్ (లాయర్), రాస ఆనంద్-స్ఫూర్తి సేవ సొసైటీ గారి ఆధ్వర్యంలో ఇంగ్లీష్ సబ్జెక్ట్ నిపుణుడు,మెంటర్ వివేక్ చంద్ర సహకారంతో పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు కోచింగ్ కార్యక్రమం నిర్వహించారు.మెంటర్ వివేకచంద్ర విద్యార్థులు పరీక్ష పై ఉన్న భయాన్ని వీడుతూ సులభతరంగా మంచి మార్కులు సాధించడానికి మెలకువలు వివరిస్తూ ఇంగ్లీష్ సబ్జెక్టులో కష్టతరమైనటువంటి అంశాల పైన అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమానికి కాంతి హై స్కూల్ విద్యార్థినీ విద్యార్థులతో పాటు ఆర్మూర్ లోని వివిధ పాఠశాలల పదవ తరగతి విద్యార్థులు, ఇంగ్లీష్ టీచర్స్ హాజరయ్యారు.

### ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ

# వేగవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ పెద్దపల్లి తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి ప్రత్యేక సమగ్ర ఓటర్ జాబితా సవరణ 2025 ను వేగవంతం చేయాలని బూత్ స్థాయి అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ప్రతి బూత్ పరిధిలో తప్పనిసరిగా ఇంటింటి సర్వే నిర్వహించి,100% మ్యాపింగ్ చేయాలని కలెక్టర్ సూచించారు. ఇంటింటి సర్వే సమయంలో ఓటర్ల వివరాలు తీసుకుని జాబితా మ్యాపింగ్ చేయాలని కలెక్టర్ సూచించారు.ప్రత్యేక సమగ్ర ఓటర్ జాబితాలో భాగంగా 2025 వ సంవత్సరంలోని ఓటర్లను 2002 ఓటర్ జాబితాలో మ్యాపింగ్ చేయుటకు తక్కువ పురోగతిలో ఉన్న బిఎల్ఓ ల పనితీరును పరిశీలించారు. నియోజక వర్గం పరిధిలోని బూత్ స్థాయి అధికారులు రెగ్యులర్ గా మానిటర్ చేస్తూ ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియ పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి గంగయ్య, తహసిల్దార్ రాజయ్య , మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## కార్మిక సమస్యలు తీర్చడంలో ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ సంఘాల వైఫల్యం

### టీబీజీకేఎస్ అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి

**యైటింక్లయిన్ కాలనీ జనవరి 03 (జనంసాక్షి):**
సింగరేణి కార్మిక సమస్యలు తీర్చడంలో గుర్తింపు ఏఐటీయూసీ, ప్రాతినిధ్య సంఘం ఐఎన్‌టీయూసీ సంఘాలు పూర్తిగా వైఫల్యం చెందాయని టీబీజీకేఎస్ అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి అన్నారు. శనివారం టిబిజికేస్ యూనియన్ ఆఫీస్‌లో సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ చెరుకు ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఓసీపీ-3 బేస్ వర్క్‌షాప్ ముఖ్య కార్యకర్తల సమావేశము నిర్వహించారు. ఆ సమావేశానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. గతంలో టీబీజీకేస్ యూనియన్ గుర్తింపు కార్మిక సంఘం 70కి ఆ పైగా హక్కులను తీసుకురావడం జరిగినదని, కారుణ్య నియామకాలు మ్యాచింగ్ గ్రాంట్, అండర్ గ్రౌండ్ కార్మికులకు యూనిఫాం, వన్ పర్సెంట్ విద్యుత్ చార్జీల రద్దు, ఏసీలకు ఉచిత విద్యుత్తు, 10 లక్షల ఇంటి రుణానికి వడ్డీ తిరిగి చెల్లింపు, తల్లిదండ్రులకు కార్పొరేట్ వైద్యం, రెండు అదనపు పిహెచ్డీలు ఇలా ఎన్నో సాధించామని తెలిపారు. కానీ గత రెండు సంవత్సరాలలో గుర్తింపు సంఘం ఎఐటియుసి ఎలక్షన్ మేనిఫెస్టోలో కార్మికులకు ఇచ్చిన 47 హామీలను, ప్రాతినిధ్య సంఘం ఐఎన్టీయూసీ ఇచ్చిన 39హామీలు, ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని హామీ ఇచ్చి సింగరేణిలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలుగా గెలిచి రెండు సంవత్సరాలు దాటిన ఏ ఒక్క ప్రధానమైన హామీని కూడా అమలుపరచ లేకపోయారని, కారుణ్య నియామకాలు కూడా రద్దు చేసుకునే ప్రక్రియలో ఈ సంఘాలు ఉన్నాయన్నారు. బేస్‌వర్క్‌షాప్ ఇంచార్జీలుగా పల్లె నాగరాజు, బెజ్జాల రమేష్‌లు నియమించారు.ఈ సమావేశంలో శ్రీనివాస్ రెడ్డి, బేతి చంద్రయ్య, హరిప్రసాద్, ముస్కుల అనిల్ రెడ్డి, రవి తేజ, శ్రీనివాస్, వెంకటేష్, మార్క నరేష్ శ్రీనివాస్, బురికి రమేష్, రమేష్, శ్రీధర్, రాజేష్, కమలాకర్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలకు యోగ నేర్పించిన దుంపెన రమేష్



**ఎల్లారెడ్డిపేట, జనవరి 03, (జనంసాక్షి) :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని శ్రీ చైతన్య స్కూల్‌లో పర్యావరణ ప్రేమికుడు దుంపెన రమేష్ శనివారం విద్యార్థులకు యోగ నేర్పించారు. దుంపెన రమేష్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి యోగ చేయాలని పర్యావరణం కాపాడి మొక్కలు నాటాలన్నారు. పుట్టిన రోజున ప్రతి ఒక్కరు మొక్కలు నాటి కాలుష్య నివారణ జరిగేటట్లు చూడాలని పిల్లలకు సూచించారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్, పిఈటిలు, ఉపాధ్యాయులు దుంపేన రమేష్‌కు సన్మానం చేశారు.

## గాయత్రి విద్యానికేతన్‌లో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



**పెద్దపల్లి,జనవరి 03(జనంసాక్షి) :**
సావిత్రిబాయి పూలే జయంతి పురస్కరించుకొని పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ పాఠశాలలో ఘనంగా వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ అల్లంకి శ్రీనివాస్ మాట్లాడుతూ భారతదేశపు మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా సావిత్రిబాయి పూలే గారు సమాజంలో విద్యకు కొత్త దిశ చూపారని అన్నారు. నేటి రోజున ఆడపిల్లలు విద్యను అభ్యసించగలుగుతున్నారంటే, అందుకు ప్రధాన కారణం సావిత్రిబాయి పూలే నని తెలిపారు.. ఎన్నో అవమానాలు, ఇబ్బందులను ఎదుర్కొంటూ కూడా ఆడపిల్లలకు చదువు నేర్పాలనే సంకల్పంతో ఆమె విద్యాబోధన చేశారని ఆయన వివరించారు.ఈ కార్యక్రమంలో తెలుగు ఉపాధ్యాయిని సృజన , సావిత్రిబాయి పూలే జీవిత విశేషాలను ఎంతో చక్కగా వివరించారు. సావిత్రిబాయి పూలే జయంతిని జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో విశ్రాంత దూరదర్శన్ ఉద్యోగి రమణ రెడ్డి పాఠశాల ప్రిన్సిపల్ విజయ్, వైస్ ప్రిన్సిపల్ ప్రియాంక, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# ఎస్.ఐ.ఆర్ 2002 తో ఓటర్ల మ్యాప్ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలి

- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి
- ప్రత్యేక సమగ్ర సవరణ ఓటర్ జాబితా పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించిన సీఈఓ

**పెద్దపల్లి,జనవరి 03(జనంసాక్షి) :**
ఎస్.ఐ.ఆర్ 2002 జాబితాతో 2025 ఓటర్ల జాబితా ఓటర్ల మ్యాప్ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు.ప్రత్యేక సమగ్రత వలన ఓటర్ల జాబితా 2025 పై జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర ఎన్నికల సంఘం సీఈఓ సుదర్శన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తోకలిసి వీసి లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ప్రత్యేక సమగ్ర సవరణ ఓటర్ జాబితా కోసం చేపట్టిన ప్రిపరేటరీ కార్యాచరణలో పురోగతి ఆశించిన స్థాయిలో లేదని అన్నారు. 2002 లో చేసిన ఎస్.ఐ.ఆర్ తో 2025 స్పెషల్ సమ్మరీ రివిజన్ ఓటర్ జాబితా మ్యాపింగ్ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని ఆయన అధికారులకు సూచించారు.మన తెలంగాణ రాష్ట్రం ఎస్.ఐ.ఆర్ ఓటరు జాబితా మ్యాపింగ్ ఇప్పటివరకు కేవలం 41 శాతం మాత్రమే చేసిందని, రాబోయే 15 రోజులలో కనీసం 70% మ్యాపింగ్ పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎస్.ఐ.ఆర్ 2002 ను ఎస్.ఎస్.ఆర్ 2025 లింకేజీ ప్రక్రియలు బూత్ స్థాయి అధికారుల సహకారం తీసుకొని వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు.ప్రతి బూత్ స్థాయి అధికారి రోజుకు 30 ఎంట్రీలు టార్గెట్ గా చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్.ఐ.ఆర్ 2002 ను ఎస్.ఎస్.ఆర్ 2025 తో లింకేజీ ప్రక్రియ, అదే విధంగా 2002 ఓట్లతో కుటుంబ సభ్యుల లింకేజీ ప్రక్రియ పూర్తయి అధికారులు వేగవంతంగా పూర్తి చేయించాలని అన్నారు.ఎస్.ఐ.ఆర్ జాబితా రూప కల్పన అధికారికంగా ప్రారంభం కాగానే అవసరమైన మేర ఎన్యుమరేటరీ ఫారాలను అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ప్రింట్ చేసుకొని సంబంధిత పోలింగ్ బూత్ లకు పంపిణీ చేయాలని అన్నారు. ప్రతి ఇంటికి రెండు ఫారాల చొప్పున బి.ఎల్.ఓ దగ్గర అందుబాటులో పెట్టాలని అన్నారు.ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో రిటర్నింగ్ అధికారి, ఏఈఆర్ఓ, డిప్యూటీ తహసిల్దారులు, బి.ఎల్.ఓ సూపర్వైజర్లతో రెగ్యులర్గా సమావేశాలు నిర్వహించాలని, ప్రతిరోజు లక్ష్యాలను నిర్దేశించుకోని ఎస్.ఐ.ఆర్ చేపట్టేలా కార్యాచరణ తయారు చేయాలని అన్నారు.ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారి గంగయ్య, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# సీఎం పదవికి అర్హుడు.. మంత్రి శ్రీధర్ బాబు

## బిఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రావణ్



మంథని, (జనంసాక్షి) :

రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సీఎం పదవికి అర్హుడు అని బిఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రావణ్ కితాబు ఇచ్చారు. శాసనమండలి సమావేశాల్లో మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడిన తీరు తనను మంత్రముగ్ధుల్ని చేసిందన్నారు. మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడేది ఇప్పటివరకు టీవీలో మాత్రమే చూసేవాడినని.. ప్రత్యక్షంగా శ్రీధర్ బాబు మాట్లాడిన తీరు చూస్తుంటే రాష్ట్ర అభివృద్ధిపై, అన్ని సబ్జెక్టులపై ఆయనకున్న విజన్ పట్ల.. గ్రేట్ మ్యాన్ అని కొనియాడారు. ప్రతిగా స్పందించిన శాసనమండలి చైర్మన్.. టైం వచ్చినప్పుడు శ్రీధర్ బాబు సీఎం అవుతాడని నవ్వుతూ బదులిచ్చారు.



# ఆటో డ్రైవర్ల ముందస్తు అరెస్ట్

శంకరపట్నం జనవరి 3 (జనంసాక్షి):

ప్యాసింజర్ ఆటో యూనియన్ రాష్ట్ర జెఏసి ఆధ్వర్యంలో శనివారం అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో శంకరపట్నం మండల ప్యాసింజర్ ఆటో యూనియన్ డ్రైవర్లను కేశవపట్నం పోలీసులు శనివారం ఉదయం ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కి తరలించారు. ఈ సందర్భంగా శంకరపట్నం మండలం ప్యాసింజర్ ఆటో యూనియన్ మండల అధ్యక్షుడు సుంకరి కిషోర్ మాట్లాడుతూ ఎన్నికల మ్యానిఫెస్టోలో భాగంగా ఆటో డ్రైవర్లకి నెలకు వెయ్యి రూపాయల భృతిని అందజేస్తామని హామీనిచ్చి అధికారంలోకి వచ్చి సంవత్సరాలు గడుస్తున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మాట మాట నిలబెట్టుకోలేక పోతుంది. ఈ రెండేళ్ల కాలంలో ప్రతి ఆటో డ్రైవర్ కి 24 వేల చొప్పున బాకీ పడింది. రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెడుతూ ఆటో డ్రైవర్ల సంక్షేమాన్ని విస్మరించడం పై రాష్ట్ర ఆటో డ్రైవర్ల జేఏసీ ఈనెల 3న అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చిన నేపథ్యంలో ఉదయం తెల్లవారుజామున పోలీసులు అరెస్టు చేయడం అన్యాయమని అన్నారు. ఇది ప్రజా పలన ప్రభుత్వం కాదని, చేతగాని ప్రభుత్వం అసమర్థత అని విమర్శిస్తూ అరెస్టులను ఖండించారు. అనంతరం 10గంటలకు అరెస్టు చేసిన డ్రైవర్లను పోలీసులు వదిలిపెట్టారు. వెంటనే రాష్ట్ర పభుత్వం ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అరెస్ట్ అయిన వారిలో ఆటో యూనియన్ కోశాధికారి కూనారం శ్రీనివాస్, సభ్యులు కనకం తిరుపతి, పావురాల రవి, న్యాలం వీరస్వామి, గుర్రం మహేందర్ తదితరులు ఉన్నారు.



### జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష నుమర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన జిల్లా అధికారులు

పెద్దపల్లి ,జనవరి 02(జనంసాక్షి) :

పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ని శనివారం కలెక్టరేట్ కార్యాలయంలోజిల్లా పంచాయతీ శాఖ అధికారులు, మరియు, జిల్లా అధికారులు మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ ప్రతి ఒక్క అధికారి సమయపాలన పాటించి వృత్తిని బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని అందరూ జిల్లాకు మంచి పేరు తేవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయితీ అధికారి వీర బుచ్చయ్య, డి ఆర్ డి ఓ అధికారి కాలందిని, జెడ్పి సీఈవో నరేందర్ ,డి ఎల్ పి ఓ లు దేవకీదేవి, కొము రయ్య, ఎంపీఓలు అనిల్ రెడ్డి, సుదర్శన్, కిరణ్, షబ్బీర్, సౌమ్య, మౌనిక, పవన్, రమేష్, సమ్మిరెడ్డి, వేణు, సూరి, ఆరిఫ, పంచాయతీ కార్యదర్శులు నిశాంత్, అంజద్, సంతోష్, రవి, ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

### జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్యను మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన పంచాయతీ అధికారులు

పెద్దపల్లి ,జనవరి 02(జనంసాక్షి) :

జిల్లా పంచాయితీ అధికారి వీర బుచ్చయ్య ను శనివారం తన కార్యాలయంలో జిల్లా పంచాయతీ శాఖ అధికారులు, మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పంచాయతీ అధికారి వీరబుచ్చయ్య మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశాల మేరకు ప్రతి ఒక్క అధికారి సమయపాలన పాటించి వృత్తిని బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని అందరూ జిల్లాకు మంచి పేరు తేవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో (డి ఎల్ పి ఓ) లు దేవకీదేవి, కొమురయ్య, ఎంపీఓలు అనిల్ రెడ్డి, సుదర్శన్, కిరణ్, షబ్బీర్, సౌమ్య, మౌనిక, పవన్,రమేష్,సమ్మిరెడ్డి,వేణు,సూరి,ఆరిఫ,పంచాయతీ కార్యదర్శులు నిశాంత్, అంజద్, సంతోష్, రవి, ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.





### ఘనంగా సావిత్రిబాయి పూలే జన్మదిన వేడుకలు..

మల్లాపూర్ జనవరి03 (జనంసాక్షి) మండల కేంద్రంలోని మండల ప్రజా కార్యాలయంలో భారత దేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకుని టీఎస్యూటీఎఫ్ మల్లాపూర్ మండల ఆధ్వర్యంలో మండలంలో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయినులకు సన్మాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి అంబటి భూమేశ్వర్ పాల్గొని మాట్లాడారు..మహిళల విద్యాభివృద్ధికి సావిత్రిబాయి పూలే చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి దామోదర్‌రెడ్డి,చిట్టాపూర్ సముదాయం ప్రధానో పాధ్యాయిని వాణి,యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి అంబటి భూమేశ్వర్,మండల అధ్యక్షుడు రాజేందర్,ప్రధాన కార్యదర్శి నిరంజన్ పాల్గొన్నారు. అలాగే మాజీ జిల్లా పరిషత్ సభ్యుడు జలపతి రెడ్డి, మాజీ మండల పరిషత్ అధ్యక్షుడు రాజన్న,యూటీఎఫ్ జిల్లా మహిళా ఉపాధ్యక్షు రాలు సుశీల,మహిళా కార్యదర్శి స్వర్ణ,వృత్తి ఉపాధ్యాయ సంఘం జిల్లా సమన్వయకర్త వేముల శ్రీనివాస్‌తో పాటు వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మహిళా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### నిమ్మన పల్లిలో ఘనంగా సావిత్రి భాయి పూలే జయంతి వేడుకలు



పెద్దపల్లి ,జనవరి 02(జనంసాక్షి) :

భారతదేశ చదువుల తల్లి, మొదటి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు నిమ్మనపల్లి గ్రామ సర్పంచ్ వేల్పుల రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రమేష్ మాట్లాడుతూ, స్త్రీ విద్య, హక్కుల సాధన కోసం సావిత్రిబాయి జీవితాంతం కృషిచేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి అట్ల రాజ్ కుమార్, ఉప సర్పంచ్ అట్ల కుమార్, గ్రామ వార్డ్ సభ్యులు వివోస్, అంగన్వాడీ టీచర్, ఆశా వర్కర్లు, గ్రామ పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

# నాలుగు లారీల తనిఖీ లోడ్ పరిమితి పరిశీలన

## అక్రమ ఇసుక రవాణాపై పోలీసుల ఉక్కుపాదం : హుజురాబాద్ ఏసీపీ మాధవి



వీణవంక జనవరి 3 (జనంసాక్షి)

వీణవంక మండలంలోనీ అక్రమ ఇసుక తవ్వకాలు,రవాణాను అరికట్టేందుకు విస్తృత స్థాయిలో తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీల్లో భాగంగా మండలంలోని పోతిరెడ్డిపల్లి, కొండపాక, చల్లూరు, మల్లారెడ్డిపల్లి గ్రామాల పరిధిలోని మానేరు ఇసుక క్వారీలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.అదే సమయంలో రోడ్డుపైన ఇసుక లోడుతో ప్రయాణిస్తున్న నాలుగు లారీలను ఆపి తనిఖీ చేసి,వాటిలో తరలిస్తున్న ఇసుక లోడ్ అనుమతించిన పరిమితిలో ఉందో లేదో సవివరంగా పరిశీలించారు.అనుమతి పత్రాలు,రవాణా చలానాలు,వాహన లోడ్ పరిమితి వంటి అంశాలను అధికారులు తనిఖీ చేయగా, నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అక్రమఇసుక రవాణాపై పూర్తిస్థాయిలో నియంత్రణ తీసుకువచ్చేలా రెడ్డిపల్లి, చల్లూరు, కొరపల్లి, నాగారం ప్రాంతాల్లో చెక్‌పోస్టులు ఏర్పాటు చేసినట్లు హుజురాబాద్ ఏసీపీ మాధవి తెలిపారు.మండల వ్యాప్తంగా అక్రమ ఇసుకపై నిత్యం నిఘా కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఏసిపి మాధవి మాట్లాడుతూ మండలంలో ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, ఎవరైనా ఇసుక రవాణా చేసినట్లయితే వారి సమాచారం ఇవ్వాలని వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని వారన్నారు.ఈ కార్యక్రమంలో ఏసీపీ మాధవి, జమ్మికుంట సీఐ రామకృష్ణ, వీణవంక ఎస్ఐ ఆవుల తిరుపతి కిందిస్థాయి పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.